జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 01 మార్చి 2026 | సంపుటి: 18 | సంచిక: 355 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

**పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా

మిగతా1 2లో..

## రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతిభద్రతలు

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టీకరణ**

కామారెడ్డి,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..



# మరోమారు యుద్ధమేఘాలు

**ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు**

**ప్రతిదాడులకు దిగిన ఇరాన్**

**సురక్షిత ప్రాంతానికి ఖమేనీ తరలింపు**

**ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి**

**40మంది మృతి చెందినట్లు సమాచారం**

**చాలామందికి గాయాలు.. కొందరి పరిస్థితి విషమం**

టెలిఅవీవ్, ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్‌అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం,

మిగతా 2లో..

## ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ రక్షణమంత్రి హతం

**ఇజ్రాయెల్ మిటలరీ ఆపరేషన్స్ వర్గాలు వెల్లడి**

టెహ్రాన్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ మిటలరీ ఆపరేషన్స్ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అయితే దీనిపై ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అమీర్ నాసిర్జాదే 2024 ఆగస్టు నుంచి ఇరాన్ రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇరానియన్ సాయుధ దళాల డిప్యూటీ ఆఫ్ స్టాఫ్‌గా, ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా సేవలందించారు.

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది

**ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం**



వాషింగ్టన్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు

మిగతా 12లో..

## ఇరాన్‌పై యుద్ధంతో క్రూడ్ ఆయిల్‌కు కొరత

**భారీగా ధరలు పెరిగే అవకాశం ఉందని వెల్లడి**

**యుద్ధం వేళ పలు విమానాలకు ఆటంకం**

**శంషాబాద్ నుంచి పలు రూట్లలో విమానాలు రద్దు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సెగలు రేగుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా పరుగులు తీయడం ప్రారంభించాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లోనే బ్రెంట్ క్రూడ్ ధర 2? మేర పెరిగి, బ్యారెల్‌కు 72.48 డాలర్ల వద్ద స్థిరపడింది. యుద్ధం గనుక మరిన్ని రోజులు

మిగతా 12లో..

## ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి

# పనిచేయండి

**ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు**



- ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్దతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన

మిగతా 2లో..

## పేలుడు ఘటన తరువాత యజమాని పరార్

**మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ**

**వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం**

**44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత**

**సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు**

**ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్**

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు

మిగతా 2లో..

## బాణాసంచా తయారీ కేంద్రంలో

# విస్ఫోటనం

## పేలుడు ఘటనలో 20మంది మృతి..

- ఘటనలో పలువురికి గాయాలు
- సామర్లకోట వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు
- బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి
- మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన
- పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం
- ఘటనపై మంత్రులు, పలువురు దిగ్భ్రాంతి..
- సిఎం ఆదేశాలతో ఘటనా స్థలికి అనిత



**కాకినాడ జిల్లా బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడుకు 20 మంది ఆహుతయ్యారు. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో నేడు (శనివారం) మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది.**



కాకినాడ,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన

మిగతా 2లో..

## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

**కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర**

**ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ**

**తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర**

హైదరాబాద్, ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ

మిగతా 12లో..

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు..

**నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్**

హైదరాబాద్, ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ

మిగతా 12లో..

## శారద పీఠం భూములు

# కొనసాగింపు

**జలమండలికి కేటాయింపులు రద్దు**

**అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం**

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

మిగతా 12లో..

## విశాఖ శారదాపీఠం ఆలయం

# కూల్చివేస్తే అడ్డుకుంటాం

**చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా**

**దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు**

**కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం**



హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్

మిగతా 12లో..

# సంపాదకీయం

## చెంపదెబ్బ.. గోడదెబ్బ!

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి. ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమకి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

# ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి



మొదటిపేజీ తరువాయి..

-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి.. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే.. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి. .మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

## పేలుడు ఘటన తరువాత యజమాని పరార్

మొదటిపేజీ తరువాయి..

రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్బంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం



మొదటిపేజీ తరువాయి..

8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్ప[redacted]కి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడుతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు. పేలుడు శబ్దం విని స్థానికులు భారీగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు.

# మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

మొదటిపేజీ తరువాయి..

భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.

# రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతిభద్రతలు

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ~నున్న అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూర్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# మరోమారు యుద్ధమేఘాలు



మొదటిపేజీ తరువాయి..

నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్‌అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్‌అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది. ఈ దాడుల్లో అమెరికా హస్తం కూడా ఉన్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా దాడుల నేపథ్యంలో పౌర విమానాలకు ఇజ్రాయెల్ తన గగనతలాన్ని మూసివేసింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అటు ఇరాన్, ఇరాక్‌లు కూడా గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ మేరకు ఆ దేశ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్-అమెరికా కలిపి కొన్నిగంటల క్రితం ఇరాన్‌పై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌వైపు నుంచి స్పందన వచ్చింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రాయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరిగాయి.

# ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ రక్షణమంత్రి హతం

మొదటిపేజీ తరువాయి..

ఇదే దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ మహమ్మద్ పాక్పౌర్ కూడా మరణించినట్టు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ వర్గాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి.



ఇరాన్ మాత్రం ఇంకా స్పందించాల్సి ఉంది. ఇరాన్ నాయకులే లక్ష్యంగా ఇజ్రాయెల్-అమెరికా టెహ్రాన్‌పై దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మొత్తం 30 ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ నివాసాన్ని టార్గెట్ చేసుకుని ఇజ్రాయెల్ దళాలు దాడులకు దిగాయి. అయితే ఖమేనీ అంతకు ముందే సురక్షితంగా తప్పించుకున్నట్టు సమాచారం. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ లక్ష్యంగానే ఈ దాడులు జరిగినట్టు కథనాలు వెలువడుతున్నాయి.

## చిచ్చర పిడుగుడులు వారిలో దాగిన నైపుణ్యత, ప్రదర్శన సైన్స్ డే





**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేలలో సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ ఉపన్యాస, రంగోలి పోటీలు నిర్వహించారు. పిల్లలు తయారు చేసిన ప్రాజెక్టులు, ప్రదర్శన, జీవశాస్త్రం విభాగాల నుంచి రక్త వర్గాల గుర్తింపు, మూత్రపిండాల స్వీయ చిత్రం, అవి చిక్కుడు గింజ ఆకారంలో ఉండి, రక్త రక్త ప్రసరణ ఎలా జరుగుతుందో విద్యార్థులు తయారుచేసిన వాటిని ఉపాధ్యాయులు పరిశీలించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మ కృష్ణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలని, నైపుణ్యతను చాటి చూపాలని సంకల్ప బలంతో ముందుకు సాగాలని, అన్నారు. సైన్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ సీఎంఓ కృష్ణారెడ్డి, చైర్మన్ మమత రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఉపయోగకరమైనటువంటి ఏడువేల రూపాయల సైన్స్ మెటీరియల్ పాఠశాలకు అందించారు. వారిని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులతో ఆనందంగా రాత్రి బసచేసిన పోలీస్ అక్కలు





**ధైర్యాన్ని స్థైర్యాన్ని నింపేందుకే జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,**

**ఖానాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)** : విద్యార్థినిలలో ధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని కల్పించేందుకే వివిధ రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలలో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆధ్వర్యంలో తన వినూత్న ఆలోచనలతో ప్రారంభించిన "పోలీస్ అక్క" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈ నెలలోను పోలీసు అక్కలు శుక్రవారం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ఆప్యాయంగా, రాత్రి బస చేసి ఆనందంగా గడిపారు. పోలీస్ అక్కలు విద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో మమేకమై, వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించి,గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ పై మార్గదర్శకం చేసి,మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సమస్యలపట్ల ఆందోళనలు తెలుసుకుని వారికి ధైర్యం నింపారు. పోలీసు అక్కలు, పిల్లలతో కలిసి భోజనం చేసి, రాత్రి అక్కడే బస చేసి వారి భద్రతపై విశ్వాసాన్ని కల్పించారు. మరుసటి ఫిబ్రవరి 28 శనివారం ఉదయం విద్యార్థులతో కలిసి యోగ కార్యక్రమం నిర్వహించి ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించారు. ఇలా ప్రతి నెల ఈ పోలీస్ అక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, విద్యార్థుల్లో భద్రతా భావన, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు పోలీస్ అక్కలు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు కేవలం నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాకుండా అక్కడక్కడ మండల గ్రామాల్లో గల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంపై జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ విద్యార్థుల హృదయాల్లో భద్రతా భావనను బలపరచాలనే లక్ష్యంతో 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని ప్రారంభించాము. చిన్నారులతో నేరుగా సమయం గడపడం టం వల్ల వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి తెలుసుకునే అవకాశం లభిస్తోంది. దీని వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, భయం అభద్రతా భావం క్రమంగా తొలగిపోతున్నాయి" అని ఎస్పీ తెలిపారు. సమాజంలోచట్టలపట్ల కలిగి ఉంటే భవిష్యత్తు బాగుంటుందని ఎస్పీ జానకి షర్మిల అన్నారు.

## పాత ఎల్లాపూర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులు
- సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి





**ఖానాపూర్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి)** : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సైన్స్ దినోత్సవ సంబరాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి అన్నారు శనివారం సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థుల చేత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఆ సూరి రమాదేవి ఉపాధ్యాయుల బంధంసే నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి ప్రారంభించగా ఉపసర్పంచ్ పెద్ది రాజు వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమంలో భాగంగా జీవశాస్త్రం విభాగల నుంచి రక్త వర్గాల గుర్తింపు, ప్రత్యక్ష నక్షత్రశాల వంటి పలు అంశాలు భౌతిక శాస్త్రం విభాగం నుండి స్మార్ట్ మెడికల్ రిఫరిగెరేటర్ , పాడ్డీ క్రాప్ ఫిల్డ్ మానిటరింగ్ సిస్టం వంటి వివిధ రకాలైన ప్రాజెక్టులు విద్యార్థులు చేత ప్రదర్శించారు సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభను వెలికి తీశామని హెచ్ఎం ఆసురి రమాదేవి అన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు








**ఖానాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** : విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని విజేత పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మస్కాపూర్ విజేత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే 10వ తరగతి కీలకమని అన్నారు. 10వ తరగతి తర్వాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందని అన్నారు. ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ వీడ్కోలు సభ ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. 10వ తరగతి విద్యార్థులు 9వ తరగతిలో ఉన్న విద్యార్థులకు దిశ, నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలికే సందర్భం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఇందులో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, న్యాయవాది వెంకట్ మహేంద్ర, లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పసిపాప మృతి ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆసిఫాబాద్లో రాస్తారోకో

- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన జ్వాలలు
- రూపనార్ రమేష్ హెచ్చరిక: స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం
- పసిపాప మృతి ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ




**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** : ఆసిఫాబాద్ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌక్ వద్ద శుక్రవారం వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ఇటీవల జరిగిన ఘటనను పురస్కరించుకుని ఈ నిరసన చేపట్టారు. పసిపాప మరణానికి కారణమైన అగ్రవర్ణ నాయకులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు రూపనార్ రమేష్ మాట్లాడుతూ, అధికారులు తక్షణమే స్పందించి నిందితులపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుక



**పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** : ఈరోజు పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పెంచికల్పేట్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి విద్యార్థులు చేత విజ్ఞాన ప్రదర్శన మరియు ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విజయనిర్మల, యాదగిరి, భారతి, భాగ్యశ్రీ, ఉజ్వల, ఆత్మారాం, గంగ భవాని, సమ్మయ్య, సంతోష్, లక్ష్మి, నాగరాణి, విజయ్, మౌనిక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సి వి రామన్ యొక్క గొప్పతనాన్ని మరియు శాస్త్ర పరంగా అయన యొక్క విలువను విద్యార్థులకు వివరించారు.

## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు









**మంచిర్యాల, 28, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)** : మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూషతో పాటు వివిధ సైన్స్ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, మైక్రో బయాలజీ, బోటనీ, గణితం, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ విభాగాలకు చెందిన అనేక ప్రయోగాలు, ప్రదర్శనలను విద్యార్థినులు ఏర్పాటు చేశారు. ప్లాంట్ టిష్యూ కల్చర్, ఇంపార్టెన్స్ ఆఫ్ ఎలిమెంట్స్, కెమిస్ట్రీ ఆఫ్ బీట్‌రూట్, సర్వైకల్ క్యాన్సర్, పి.ఎన్. జంక్షన్ డయోడ్, డీఎన్ఏ, బ్లడ్ గ్రూప్ రిజల్ట్, టైం సిరీస్, ప్రాబబిలిటీ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై ప్రయోగాలు నిర్వహించి వాటి ప్రాధాన్యతను విద్యార్థినులకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మాట్లాడుతూ, విద్యార్థినులు భవిష్యత్తులో పరిశోధనా రంగంలో రాణించాలని, వినూత్న ఆలోచనలతో కొత్త ప్రయోగాలు చేపట్టాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్--1 కో-ఆర్డినేటర్ కె. రజిత, ఫిజిక్స్ విభాగాధిపతి రిజ్వాన గారి ఆధ్వర్యంలో ఈ. శైలజ, డా. జీ. సరిత, ఏ. కవిత, జీ. సంధ్యారాణి, జిక్రాన్, ఎం. ప్రణయ, ఏ. అరుంధతి తదితర అధ్యాపకులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

- ఫిబ్రవరి 28 నుంచి మార్చి 31 వరకు నిషేధాజ్ఞలు
- ముందస్తు అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిషేధం
- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: నితిక పంత్
- శాంతిభద్రతల దృష్ట్యా పోలీస్ ఆంక్షలు




**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** : ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 నుంచి మార్చి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రకటించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణం కొనసాగింపునకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్--1861 అమల్లో ఉన్న నేపథ్యంలో డీఎస్పీ/ఏఎస్పీ లేదా ఆపై స్థాయి పోలీసు ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రజలు గుమికూడే కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిషేధిత ఆయుధాలు లేదా దురుద్దేశంతో నేరాలకు దారితీసే వస్తువులు కలిగి ఉండటం కూడా పూర్తిగా నిషేధమన్నారు. ప్రజా జనజీవనానికి ఇబ్బందులు కలిగించే సమావేశాలు, భారీగా జనసమూహాలు కూడే కార్యక్రమాలు నిర్వహించవద్దని హెచ్చరించారు. జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్--1861 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఏవైనా కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ముందస్తుగా దరఖాస్తు చేసుకుని సంబంధిత అధికారుల అనుమతులు పొందాలని సూచించారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రాష్ట్ర-నియోజకవర్గ అభివృద్ధికి ఉద్యోగులు భాగస్వాములు కావాలి



**టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపు**

**మంచిర్యాల, 28, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)** : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి తన వంతు ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ అభివృద్ధికి పాటుపడాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచించారు. టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ క్యాలెండర్‌ను అత్యంత బ్రహ్మాండంగా రూపొందించారని అభినందించారు. ఈ క్యాలెండర్ ప్రతి ఉద్యోగికి ఎంతో ఉపయోగపడుతుందని అ న్నారు. అలాగే రాష్ట్రాభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ఉద్యోగుల పాత్ర కీలకమని, బాధ్యతాయుతంగా పని చేస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరైన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. హౌసింగ్ సొసైటీకి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే టీఎన్జీవో హౌసింగ్ సొసైటీకి ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ జిల్లా కమిటీ తరఫున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మొండయ్య, సభ్యులు భూముల రామ్మోహన్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, శ్రీ ప్రసాద్, నాగుల గోపాల్, శ్రీమతి కళావతి, శ్రీమతి అండాలు, శ్రీమతి వసుమతి, సంపత్, చంద్రశేఖర్ రెడ్డి, రవి కిషోర్, లక్ష్మీ నారాయణ, రమేష్, శ్రీదర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రీయ దృక్పథంతోనే విద్యార్థుల పురోగతి

**ఖానాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** : సమాజం లోని ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్న నాడే మానవాళి పురోగతి సాధిస్తుందని, అందుకు విద్యార్థి దశలోనే పునాది వేయాలని ఖానాపూర్ సిఐ అజయ్ అన్నారు. శనివారం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. సర్ సివి రామన్ కనిపెట్టిన 'రామన్ ఎఫెక్ట్' సిద్ధాంతానికి గుర్తుగా ఈ సైన్స్ డే ను జరుపుకుంటామని, విద్యార్థులు మూస పద్ధతిలో కాకుండా నూతన ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని అన్నారు. ఎంపిడిఓ రమాకాంత్ మాట్లాడుతూ సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ఆలోచింపజేసే విధంగా తయారు చేశారని ప్రశంసించారు. అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టుల స్టాళ్లను, ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వంటకాలను రుచి చూసి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాహుల్ గైక్వాడ్, మస్కాపూర్ వి.డి.సి. సభ్యులు, ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, బి.నరేందర్, టి.శంకర్, బి.రవికుమార్, వినోద్ రాజ్, శోభారాణి, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, కిషన్, లక్ష్మణ్ రావు, కిరణ్ ప్రసాద్, దీప్తి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్ డైరెక్టర్ స్రగ్విణి వేముల జన్మదినం సందర్భంగా మానసిక వ్యాధిగ్రస్తులకు కల్వారి ఆశ్రమంలో అన్నదానం




**మంచిర్యాల, 28, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)** : మంచిర్యాల కాలేజీ రోడ్డులో గల కాల్వారి ఆశ్రమంలో మానసిక వ్యాధిగ్రస్తుల అనాధలకు అశోక్ వేముల(బెల్లంపల్లి చౌరస్తా లోని న్యూ ఇండియా కూలర్స్) నిర్వాహకులు వారి కూతురి జన్మదిన సందర్భంగా మంచిర్యాలలో ఉన్న స్థానిక కల్వరి యువశక్తి వృద్ధుల మానసిక వికలాంగుల ఆశ్రమంలో మానసిక వ్యాధిగ్రస్తుల అనాధలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బీసీ జాతీయ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, అశోకు వేముల మాట్లాడుతూ, ఈ ఆశ్రమ నిర్వాహకులు కుమార్ ఏవేవో కారణాల వలన మానసిక వ్యాధి భారీన పడి వీధిపాలైన ఎందరో అభాగ్యులకు నీడనిస్తూ కూడు పెడుతూ వారికి వైద్య సేవలు అందిస్తున్న గొప్ప మనసున్న మానవతావాది కుమార్ అని కొని యాడారు అలాగే కుమార్ ను సమాజం స్ఫూర్తిగా తీసుకొని మన వంతు మానవతా దృక్పథంతో ఈ సమాజానికి సేవలు అందించాలని కోరుకుంటున్నా మని, అలాగే వేముల అశోక్ వారి కూతురు



అశోక్ వేముల జన్మదినశీ అంగరంగ వైభవంగా డీజే ధ్వనులతో హంగామా చేస్తు బర్తే కార్యక్రమాలు జరుగుతున్న ఈ రోజుల్లో అలా కాకుండా మంచి నిర్ణయం తీసుకొని హంగామా ఆర్భాటాలకు పోకుండా నిజమైన బాధల్లో ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ విధంగానన్న సహాయ పడడం అనేది మనసున్న మంచి హృదయాలకు మాత్రమే సాధ్యమైతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, కలువచర్ల లక్ష్మీనారాయణ సీనియర్ రిపోర్టర్, రామగిరి రాజన్న చారి, ముల్కల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసలో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన

అభ్యాస విద్యార్థులు శాస్త్రవేత్తలకు ఏమాత్రం తీసిపోరు:తాసిల్దార్ సురేష్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): అభ్యాస విద్యార్థినీ,విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదును పెడుతూ నిర్వహించిన సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన) సందర్శకులను మంత్రముగ్దులను చేస్తున్నాయని తమ మేధస్సుతో విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలు భవిష్యత్ శాస్త్రవేత్తలకు వీరు ఏమాత్రం తీసిపోరని నిరూపించాయని మాగనూరు ఇన్చార్జి తాసిల్దార్ సురేష్ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్







పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ కుంటలో ఉన్న అభ్యాస ది స్కూల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అభ్యాస పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని మాగనూరు ఇన్చార్జి తాసిల్దార్ సురేష్,రుబ్బేన కట్ చేసి ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థులు రూపొందించిన ప్రదర్శన ప్రయోగాలను వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న వినూత్న ఆలోచనలను వెలికి తీయడానికి ఇలాంటి వేదికలు ఎంతో దోహద పడతాయన్నారు. విద్యార్థులు కేవలం థియరీలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను చూపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రవేత్తల ప్రయోగాలను ఆసక్తిగా తిలకించారు. సైన్స్ నిత్య జీవితంలో ఒక భాగమన్నారు. సైన్స్ లేనిదే ఏదీ లేదని ప్రతి ఒక్కటి సైన్స్‌తో ముడిపడిఉందన్నారు. ద్యార్థి దశలోనే సైన్స్ పై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. అబ్దుల్ కలాం లాంటి మిస్సెల్ మ్యాన్‌లను ఆదర్శంగా తీసుకొని సైన్స్ లో రాణించాలన్నారు. పాఠశాలకు చేందిన సుమారు 150 మంది విద్యార్థులు 50కు పైగా ప్రదర్శనలు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కర్నె స్వామి,కాచువార్ మాజీ ఎంపీటీసీ బలరాం రెడ్డి, వైస్ ప్రిన్సిపల్, శేషగిరి, ఆగస్టిన్, సునీల్, ముజీబ్, శివ, జహంగీర్, అరుణ, మనీషా, తిరుపతమ్మ, శిరీష, నవిత, లూసి, మధు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ల రక్షణ చట్టానికి సీఎం హామీ

**పాలమూరు న్యాయవాదుల 250 కి.మీ పాదయాత్ర విజయవంతం**
**అసెంబ్లీలోనే 'అడ్వకేట్ల రక్షణ స్పెషల్ యాక్ట్' బిల్లు ప్రవేశపెడతామని హామీ**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అడ్వకేట్ల రక్షణ కోసం మహబూబ్‌నగర్ జిల్లా న్యాయవాదులు చేపట్టిన 250 కిలోమీటర్ల చారిత్రాత్మక పాదయాత్ర విజయవంతమైంది. అలంపూర్ నుంచి




హైదరాబాద్ సచివాలయం వరకు సాగిన ఈ పోరాట యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా న్యాయవాదులను కలిసి వారి సమస్యలను వినిపించుకున్నారని చెప్పారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే 'అడ్వకేట్ల రక్షణ స్పెషల్ యాక్ట్' బిల్లును ప్రవేశపెడతామని సీఎం హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టాన్ని రూపకల్పన చేస్తామని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులందరి ఐక్య పోరాట ఫలితమని అనంతరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ సభ్యులు చంద్రమౌళి, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరులో గీతాంజలి హై స్కూల్‌లో ఘనంగా వైజ్ఞానిక మేళ

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి28: నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే సందర్భంగా వైజ్ఞానిక మేళను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు,అంతరిక్ష విజ్ఞానం, ఆధునిక సాంకేతికతలకు సంబంధించిన పలు శాస్త్రీయ నమూనాలు మరియు ప్రయోగాలను ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం,సృజనాత్మకత మరియు పరిశోధనా ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు.శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు.ఉపాధ్యాయులు ప్రాజెక్టుల రూపకల్పనలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలు,సీసీ కెమెరాల ఏర్పాటు,వాటి పనితీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ల పర్యవేక్షణ తదితర అంశాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు,ఇన్విజిలేటర్లు,ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితులోనూ పుస్తకాలను,మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా ప్రతి ఒక్కరికి తనిఖీలు నిర్వహించాకే ఆయా పరీక్ష హాల్స్ లోకి పంపించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్



బందోబస్తు ఉండాలన్నారు.వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స చేసేందుకు అందుబాటులో ఉండాలన్నారు.ప్రశ్నాపత్రాలు,పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా అన్ని గోప్యమైన (కాన్ఫిడెన్షియల్)పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ 9సురక్షితంగా రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని పరీక్షల సిబ్బంధికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,ఆయా పరీక్షా కేంద్రాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు – కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహణ – 60 కేంద్రాల్లో సీసీటీవీ నిఘా

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్




16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు (సి.ఎస్), డిపార్ట్మెంటల్ అధికారులు (డి.ఓ)లకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించే బాధ్యత సి.ఎస్., డి.ఓలపై ఉందన్నారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, పరీక్షలను సజావుగా నిర్వహించి రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాలకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులను హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీతో మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని, పూర్తిస్థాయి తనిఖీ అనంతరం ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చినా అనుమతించవచ్చని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు సీసీటీవీ నిఘాలోనే తెరవాలని సూచించారు. తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, ఏఎన్ఎం చేత మెడికల్ డెస్క్ ఏర్పాటు చేయాలని, తరగతి గదుల్లో సరిపడా టేబుళ్లు, కుర్చీలు, తగిన వెలుతురు, గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద భారత న్యాయ సంహిత సెక్షన్ 163, సీఆర్‌పీసీ సెక్షన్ 144 అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రాల్లో అనుమతించబడవని తెలిపారు. ప్రతి కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి విద్యార్థులు, సిబ్బంది తీసుకువచ్చే బ్యాగులు, పుస్తకాలు, సెల్‌ఫోన్లను ఎటువంటి రుసుము లేకుండా భద్రపరచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరీక్షల కాలంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖల సమన్వయంతో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలను ఈ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కమలాకర్, సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి, ఎ.ఎం.ఓ డి. శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణలు

– ఉచిత కోర్సులు.. సర్టిఫికెట్‌తో బ్యాంకు రుణాలకు అవకాశం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేసే అరుదైన అవకాశాన్ని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (RSETI) కల్పిస్తోంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో పలు ఉచిత శిక్షణా కోర్సులు త్వరలో ప్రారంభం కానున్నట్లు సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులని ఆయన పేర్కొన్నారు.

శిక్షణ కాలంలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఉచితంగా అందజేస్తామని, ఎటువంటి ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తామని, ఆ సర్టిఫికెట్ ఆధారంగా బ్యాంకు రుణాలు పొందుతూ స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని తెలిపారు.

అందుబాటులో ఉన్న కోర్సులు:

★ పుట్టగొడుగుల పెంపకం – 10 రోజులు
★ కొవ్వొత్తులు, అగర్బత్తుల తయారీ – 13 రోజులు



★ సీసీ కెమెరా టెక్నీషియన్ – 13 రోజులు
★ ఇమిటేషన్ జ్యువెలరీ తయారీ – 13 రోజులు
★ జ్యూట్ బ్యాగుల తయారీ – 14 రోజులు
★ తేనెటీగల పెంపకం – 20 రోజులు
★ మగ్గం వర్క్ – 30 రోజులు
★ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ – 30 రోజులు
★ ఎయిర్ కండిషన్ (ఏసీ) టెక్నీషియన్ – 30 రోజులు
★ టైలరింగ్ శిక్షణ – 30 రోజులు,

ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9885940945, 8522088978 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా స్థిరపడాలని డైరెక్టర్ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తంగిడి సర్పంచ్

–తంగిడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా: మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తంగిడి గ్రామ సర్పంచ్ కంపిలి లింగప్ప తెలిపారు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో గత స్థానిక ఎన్నికల్లో తంగిడి గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన సర్పంచ్ కంపెనీ లింగప్ప వాడు మెంబర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి తంగిడి గ్రామ సర్పంచ్ కంపెనీ



లింగప్పతో పాటు వార్డ్ మెంబర్లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పట్టుకొమ్మలైన గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని తంగిడి గ్రామాన్ని కూడా గ్రామంలో ఉన్న నాయకులతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో తంగిడి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్న ఉద్దేశంతో వార్డ్ మెంబర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని సర్పంచ్ లింగప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో కున్సి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజప్ప, తంగిడి గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి భూమి పూజ

–గ్రామాన్ని నుంచి గట్టు తిమ్మప్ప వరకు రోడ్డు వేయిస్తా మంత్రి వాకిటి శ్రీహరి హామీ

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): వచ్చే ఏడాది గట్టు తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలలోపు కళ్యాణ మండపం, గ్రామాన్ని నుంచి గట్టు వరకు రోడ్డు వేసుకొని బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించుకుందామని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మాధ్వార్ గ్రామంలో భక్తులచే గట్టు తిమ్మప్ప పిలవబడే శ్రీ లక్ష్మీ



వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. అభివృద్ధి చెందుతున్న కాలంలో అన్ని సౌకర్యాలతో కూడిన కళ్యాణ మండపం నిర్మాణం చేసి ప్రస్తుతం స్వామివారి ప్రాంగణంలో పెళ్లి చేసుకోవడానికి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంత ప్రజలకు ఇష్టంగా ఇక్కడ బ్రహ్మాండంగా పెళ్లిళ్లు నిర్వహించుకునే విధంగా కళ్యాణ మండపం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిలో దాదాపు ఎకరా స్థలంలో గ్రామస్తులందరూ కలిసి డబ్బు పోగు చేసి కళ్యాణ మండపం నిర్మించడానికి పూనుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. నారాయణపేట మక్తల్ రహదారి నుండి కళ్యాణ మండపానికి చేరుకోవడానికి దాదాపు రెండు కిలోమీటర్ల రోడ్డు ను 70 లక్షల నిధులతో వాహనాల రాకపోకలకు విశాలమైన రోడ్డు మంజూరు చేస్తున్నానని గ్రామస్తులకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాజేశ్వరరావు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నేటి కార్యక్రమాల వివరాలు

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం 09:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



నాగర్ కర్నూల్ లో తిమ్మాజిపేట మండలానికి సంబందించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారు.11.00 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రెడ్డి సేవాసమితి ఫంక్షన్ హాల్ ప్రారంభహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవుతారు.మ : 12.30 గంటలకు పట్టణంలోని సాయి గార్డెన్స్ లో జరిగే సనాతన ధర్మ పరిరక్షణ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరవుతారు.కావున పట్టణ మరియు మండలాల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## హసన్‌పర్తి మండలంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై సమీక్ష

**– పర్యవేక్షించిన జెడ్పి సీఈఓ శేషాద్రి**



**హసన్‌పర్తి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి శుక్రవారం హసన్‌పర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మండల ఎంపీడీఓ సుమవాణి, ఎపిఓ విజయలక్ష్మి, ఎంపిఓ కరుణాకర్ రెడ్డి,సురేష్, ప్రణయ్ తదితర అధికారులు పాల్గొని ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను సమర్పించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## క్రషర్ బ్లాస్టింగ్లతో దద్దరిల్లుతున్న ప్రగతి సింగారం గ్రామం

**– భయాందోళనలో ప్రజలు**

**శాయంపేట ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** మండలంలోని ప్రగతి సింగారం గ్రామ శివారులో ఉన్న సాయిరాం క్రషర్ యజమాన్యం ఇష్టానుసారంగా రాత్రి పగలు తేడా లేకుండా బ్లాస్టింగ్ లు చేయడంతో ఒక్కసారిగా భూకంపం వచ్చినట్టు అవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు . క్రషర్ చుట్టుపక్కలో ఉన్న వ్యవసాయ పొలాల్లో పనులు చేస్తున్న కొంతమంది క్రషర్ బ్లాస్టింగ్‌తో బయటకు వస్తున్న రాళ్లు ఎక్కడో తలుగుతాయో అని ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని బ్రతకవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. క్రషర్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇండ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని ఇంట్లో ఉన్న సామాగ్రి కదులుతుందని చెప్పుకొచ్చారు. ఒక్కసారిగ క్రషర్ నుండి పెద్ద పెద్ద బాంబు బ్లాస్టింగ్ లు చేయడం వల్ల కిలో మీటర్ దూరంతో దుమ్ము, ధూళి వ్యాపించడంతో మనుషులు కనిపించినంతగా పొగ దాంతోపాటు వాసన ఇండ్ల ను ఇటు పొలాలను ఒక్కసారిగా కమ్మేసింది. పంట పొలాలు మొత్తం దుమ్ముకి తెల్లగా మారిపోయాయి. ఇదేమిటని అక్కడే ఉన్న కొంతమంది రైతులు క్రషర్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే మాకు పర్మిషన్ ఉంది మా ఇష్టం వచ్చినప్పుడు బ్లాస్టింగ్ లు చేస్తాం మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ సమాధానం ఇస్తున్నారని ప్రజలు చెప్పుకొచ్చారు.పర్మిషన్ ఉన్న ఆ బ్లాస్టింగ్ లను ఎప్పుడు చేయాలి దానికి ఎలాంటి అనుమతులు తీసుకోవాలి బ్లాస్టింగ్ చేసేటప్పుడు చుట్టుప్రక్కల ఎవరైనా ఉన్నారా లేదా అనే విషయాలను పరిశీలించి చేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ యాజమాన్యం అవి ఏమి చేయకుండా బ్లాస్టింగ్ లు చేపట్టింది. ప్రజలకు వాహనదారులకు చుట్టుప్రక్కల రైతులకు బ్లాస్టింగ్ వల్ల వచ్చే పెద్ద పెద్ద రాళ్లు మీద పడితే పరిస్థితి ఏంటి అనే అనుమానాలు రేకెత్తున్నాయి, దీనిపై అధికారులు స్పందించి క్రషర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**– తాసిల్దార్ శ్రీనివాస్**



**రాయపర్తి ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామపంచాయతీలో శనివారం ఘనంగా పౌర హక్కుల దినోత్సవం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛగా జీవించడానికి హక్కులను ప్రసాదించడం జరిగిందన్నారు వాటికి ఎవరైనా భంగం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించే హక్కు కులం మతం పేద ధనిక వేదం లేకుండా సమానత్వంగా జీవించే హక్కు ఎవరైనా వారి ఇష్టమైన మతంలో చేరే హక్కు ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా చదువుకునే హక్కు విద్యా హక్కు అని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించే హక్కు కూడా ఉందని ఇలాంటి హక్కులకు ఎవ్వరు కూడా భంగం కలిగించొద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం, ఆర్ ఐ చంద్రమోహన్, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఐకెపి సీఏ లు సీసీలు, ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు అనవసర భయాలకు టెన్షన్లకు లోనుకావద్దు

**– ఏంపిడిఓ జి కిషన్**



**రాయపర్తి ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి టెన్షన్లకు గురై ఇబ్బందులకు గురికా వద్దని స్వేచ్ఛగా శ్రద్ధగా రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ మైలారం పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమాన్నినిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేణు అధ్యక్షత వహించగా ఎంపీడీవో కిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు మార్చి 14న జరగనున్న పదవ తరగతి విద్యార్థులు ఎగ్జామ్స్ లో ఎలాంటి టెన్షన్ కి గురి కాకుండా చక్కగా చదువుకొని అందరూ పాస్ కావాలని కోరనైనది.అలాగే మంచి ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఇన్చార్జి హెచ్.ఎం అనిత మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వరంగల్‌లో తెలుగు సినిమా గేయరచన సదస్సు

# గేయపరిమళాలు పుస్తకావిష్కరణ

**నిబద్ధత, క్రమశిక్షణ, సంస్కారవంతమైన భాషతో చేసే రచననే గేయం మౌనశ్రీమల్లిక్**





**హనుమకొండ పిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** వరంగల్ హంటర్ రోడ్డులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పరిధిలో ఉన్న జానపద గిరిజన విజ్ఞానపీఠంలో శనివారం తెలుగు సినిమా గేయరచన సదస్సు గేయపరిమళాలు సినీగేయ వ్యాస సంకలనం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ప్రముఖ సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంతచార్యులు పంతంగి వెంకటేశ్వర్లు, ప్రముఖ గేయరచయిత-- జానపద గాయకుడు పత్తిపాక సురేందర్, కవి--రచయిత గోవిందం లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మౌనశ్రీమల్లిక్ మాట్లాడుతూనిబద్ధత,క్రమశిక్షణ,సంస్కారవంతమైన భాషతో చేసే రచననే గేయమని పేర్కొన్నారు. సాహిత్య ప్రక్రియలలో పాటకు ప్రత్యేక స్థానముందని, పాట ఒక చైతన్య కెరటమని అన్నారు. ఒక్క పాట కోట్లాది మందిని సమూహంగా చేయగలదని, సమూహాలను ఒక్క పిడికిలిగా మార్చగల శక్తి పాటకు ఉందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల దృష్టిని పాటల వైపు మళ్లించిన పుస్తక సంపాదకుడు డాక్టర్ నోముల రాజును అభినందించారు.డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ భాషా సరళి, రచనా విధానంలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు ఆర్థిక అవకాశాలను అంది పుచ్చుకోవచ్చని అన్నారు. పీఠం ఆధ్వర్యంలో జానపద, గిరిజనుల పాటలను సేకరించి భద్రపరిచిన విషయాన్ని గుర్తుచేశారు.పంతంగి వెంకటేశ్వర్లు గేయరచన ఒక అవధానం వంటిదని పేర్కొన్నారు. పత్తిపాక సురేందర్ పాట రచనలో అక్షరాల పొందిక, క్రమపద్ధతి అవసరమని సూచించారు. గోవిందం లక్ష్మినర్సయ్య మాట్లాడుతూ పూర్వం మంచి పాటల కోసమే సినిమాలు చూసేవారని, పాటలలో సమాజంలోని కష్టసుఖాలు, జీవనస్థితిగతులు ప్రతిబింబించడం అభినందనీయమని అన్నారు. అనంతరం పుస్తక సంపాదకుడు డాక్టర్ నోముల రాజు అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# “కొలువుల కోసం కొట్లాట”

- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 80% ఉద్యోగాలు ఇవ్వాలి
- బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి):** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరిశ్ రావు డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో “కొలువుల కోసం కొట్లాట” పేరిట నిర్వహించిన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరిశ్‌రావు మాట్లాడుతూ “మా ఉద్యోగాలు మాకే కావాలి” అనే నినాదంతోనే నాడు కే. చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటుతోనే కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ సాధ్యమైందని, స్థానికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదాయ శాఖకు చెందిన 150 ఎకరాల భూమిని ప్రత్యేక అనుమతులతో కేటాయించిందన్నారు. అయితే ప్రస్తుతం ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని విమర్శించారు. మహారాష్ట్ర లాతూర్ వ్యాగన్ ఫ్యాక్టరీలో 70 శాతం స్థానికులకు రిజర్వేషన్ ఇచ్చినట్లే కాజీపేటలోనూ అమలు చేయాలని, కోచ్ ఫ్యాక్టరీపై వెంటనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

స్థానికులకు, నిర్వాసితులకు రిజర్వేషన్ కల్పించకుండా కేంద్ర మంత్రులు ప్రారంభోత్సవానికి వస్తే బీఆర్ఎస్ పక్షాన అడ్డుకుంటామని హెచ్చరించారు. కాజీపేట జంక్షన్ ప్రాధాన్యత తగ్గిపోతుందని, దాన్ని రైల్వే జోన్‌గా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు డా. తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేష్, శంకర్ నాయక్, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు సదానందం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**పాఠశాల కరస్పాండెంట్ టి.రవిచందర్**



**రాయపర్తి ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శని వారం ఘనంగా జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవిచందర్ పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 28న సి.వి .రామన్ చే రామన్ ఎఫెక్ట్ కనుక్కో బడింది.కాబట్టి మనము ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలనునిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థునులు సైన్స్‌కు సంబంధించిన వివిధ ప్రయోగాలను చార్ట్ లను ప్రదర్శించారు. సుశాంత్–అగ్నిపర్వత విస్ఫోటనను, సాత్విక్, సిద్ధార్థ, జయరాం, దీక్షిత్, శరణ్య, ముస్కాన్, రింశ, అమిత్ భాష- గ్రహాలుగా, దేవాంష్–పగలు రాత్రులుగా, రింశ, –ఆక్సిజన్ మంటగా, వర్షిత– జ్ఞానేంద్రియాలు, సింధుజ, నవ్య శ్రీ –వాటర్ సర్కిల్, తేజశ్రీ–నీటి చక్రం– సాయి హర్షిత్– పశువుల చార్ట్, సాద్విన్– అగ్నిపర్వత విస్ఫోటనమును, రిత్విక్– గాలి పీడనం, రితిక –నీరు పదార్థ స్థితిలో మార్పులను, రియాజ్, రిత్విక్– పవన్ విద్యుత్, నందిని– గాలి బుడగలు ,ఆఫీస్ పాషా– స్వచ్ఛమైన నీరు ప్రయోగాలు ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.ఉమారాణి ఉపాధ్యాయులు సబితా, భాగ్యలక్ష్మి, జ్యోతి, శ్వేత, స్వాతి, స్రవంతి ,రవళి ,స్పందన తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి గురుకుల పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు
- వ్యాసరచన, వకృత్వపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం – ప్రిన్సిపాల్ ఎస్ సరిత



**రాయపర్తి ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సైన్స్ దినోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వాటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత మాట్లాడుతూ సైన్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరం అని విద్యార్థులలో సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆలోచనలను, ప్రయోగాత్మకంగా రూపకల్పన చేస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేసేలా ప్రయత్నాలు కొనసాగాలని సూచించారు. గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రల పుస్తకాలను చదవాలని, వారి ఆలోచనలతో ముందుకు సాగాల న్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణను శ్రీకారం చుట్టేలా బోధన అభ్యాసన ఉండాలని ఉపాధ్యాయుల కుసూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త ఆలోచనతో ముందుకు సాగా లన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. అందులో ముఖ్యంగా డ్రోన్,సోలార్ పవర్ స్ట్రీట్ లైట్, జ్ఞానేం ద్రియాల నమూనా, సోలార్ సిస్టం,నమూనా డిఎన్ఎ, టెలిస్కోప్ ప్రదర్శన, సైన్స్ మ్యాగజైన్స్, వివిధ శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకా లను ప్రదర్శించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసర చన, వకృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా..

**20వ వార్డు బీజేపీ కంటెస్టెడ్ కౌన్సిలర్ పాలకుర్తి తిరుపతి..**



**పరకాల ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో దూదాని జీత్ కౌర్ ఇటీవల అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి 20వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ పాలకుర్తి తిరుపతి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిదంగా 25 కేజీల బియ్యం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు ప్రజలకు ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని, వారి కుటుంబానికి మనోధైర్యం అందించి భరోసా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూతురు రవి, ఇల్లందుల అశోక్, గాజుల శంకర్, సోదా ప్రమోద్, సిరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వంగపహాడ్‌లో వీధి దీపాల ఏర్పాటు ప్రారంభం



**హసన్‌పర్తి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండలం రెండో డివిజన్ వంగపహాడ్ లో వీధి దీపాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరేపల్లి--వంగపహాడ్ ప్రధాన రహదారి వెంట విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు చేపట్టారు. వీధి దీపాల ఏర్పాటుతో గ్రామానికి రాత్రి వేళల్లో భద్రత మరింత మెరుగుపడనుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజుకు వంగపహాడ్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం చేపట్టిన అభివృద్ధి పనులు కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు మాజీ సంచాలకులు పోలం అనిల్‌రెడ్డి, మండల పరిషత్ మాజీ సభ్యులు మార్త రవీందర్, విభాగ అధ్యక్షులు పొన్నాల రఘు, గ్రామ అధ్యక్షులు నలుబోల రవీందర్, గండు అశోక్ యాదవ్, పోలాడి రాంరెడ్డి, దోమ కుమార్, వాసాల వంశీ, చెన్నూజు చంద్రసేన, మాచర్ల నందం తదితరులు పాల్గొన్నారు.



## షైన్ స్కూల్‌లో సైన్స్ ఎక్స్పో

**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి) :** సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు హనుమకొండలోని రామ్ నగర్ షైన్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. భౌతిక, రసాయనిక, జీవ,వృక్ష శాస్త్రాలకు సంబంధించి అనేక రకాల ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మొత్తం సైన్స్ తో ముడిపడి ఉంటాయని సైన్స్ లేకుండా ప్రపంచం ముందుకు సాగటం కష్టమని వివరించారు. అందుకు తగ్గట్టుగా నేటి విద్యార్థులు సైన్స్‌ను ఒక సబ్జెక్టుగా కాకుండా విద్యార్థులు జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ అనేది మంచికి వాడితే మెరుగైన ఫలితాలు ఇస్తుందని చెడుగా వాడితే అది మానవ మనుగడకే ప్రమాదం అని సూచించారు. విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ గొప్పగా వాడుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ మూగల రామకుమార్, షైన్ ఉన్నత పాఠశాల రాంనగర్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ సెంటర్ సమస్యల పరిష్కారానికి కృషి

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్

తుంగతుర్తి, ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని బండ రామారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను గ్రామ సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్ శనివారం సందర్శించారు.



ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న పోషకాహారం, పిల్లల హాజరు, శుభ్రత, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండాలని, సమయానికి భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారం గురించి ఆరా తీశారు. కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని టీచర్లకు సూచించారు. గ్రామంలో అంగన్వాడి సేవలు మరింత మెరుగ్గా అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

# బచ్ పన్ అకాడమిక్ హైట్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

మిర్యాలగూడ,ఫిబ్రవరి 28,( ప్రజాజ్యోతి ): పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ లో గల బచ్ పన్ అకాడమిక్ హైట్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బండారి అఖిల సైన్స్ ఎగ్జిబిషన్ ను



ప్రారంభించి మాట్లాడారు. రామన్ ఎఫెక్ట్ ని ఆవిష్కరించిన నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ ని గుర్తు చేసుకుంటూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకతను,బోధన నైపుణ్యంను పెంపొందించవచ్చు అని తెలిపారు. సృష్టి ఆవిర్భావం నుంచి కాలక్రమేనా సైన్స్ లో వచ్చిన నూతన ఆవిష్కరణలతో విప్లవాత్మక మార్పులు జరిగాయని అన్నారు. పాఠశాల ఉన్నత స్థాయిలో కాకుండా ప్రైమరీ స్థాయిలోనే మా విద్యార్థులను ప్రాక్టికల్స్ పై అవగాహన కల్పిస్తూ విద్యాబోధనచేస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బోధన ,బోధనేతర సిబ్బంది హేమ, సంధ్య, శిల్ప ,చంద్రకళ, కీర్తన, ఐశ్వర్య, షరీఫ్ చంద్రశేఖర్ , సంధ్య, లక్ష్మి ,ఆండాలు,మంగ , శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లోకి వెళ్ళాలంటే గోడ దూకాల్సిందే..

## ఇంటి దారికి అడ్డంగా గోడ కట్టిన చర్చి యజమాని

కోదాడ టౌన్,ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా మోతే మండలం నరసింహపురం గ్రామంలో విచిత్ర





సంఘటన చోటు చేసుకుంది, దేవరగట్ల జయమ్మ అనే మహిళ 30 సంవత్సరాల క్రితం మోతే మండలం నరసింహపురం గ్రామంలో ఇంటి స్థలం కొనుగోలు చేసి అక్కడే ఇల్లు నిర్మించుకుంది, ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన చర్చి యజమాని నిర్మాణం చేపడుతున్నాం అనే నెపంతో వారి ఇంటి ప్రక్కనే నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో చర్చి యజమాని విజయ్ స్థానికులతో చర్చి వైపు ఎవరు రావొద్దు అని హుకుం జారీ చేశాడు అంతే కాదు వృద్ధులు అయినటువంటి జయమ్మ తల్లి తండ్రిని కూడా విచక్షణరహితంగా కొట్టాడు ఇది గమనించిన స్థానికులు చర్చి యజమాని అయినటువంటి విజయ్ ని ప్రశ్నించగా కులం పేరుతో దూషించానని కేసులు పెడతానని బెదిరించడంతో దిక్కుతోచని పరిస్థితిలో బాధితులు ఉన్నారు. తమ సమస్యను మోతే పోలీస్ స్టేషన్లో ఎస్సై ముందు విన్నవించుకున్న ప్రయోజనం లేకపోవడంతో జిల్లా కలెక్టర్ ని సంప్రదించారు అయినా కానీ 9 నెలలు గడుస్తున్న తమ సమస్యను ఎవరు పట్టించుకోవడంలేదని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వాలు మారినా ప్రజలకు ప్రయోజనం లేదు

**మంత్రి ఇలాకాలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ ఎప్పుడో!**

**12సంవత్సరాలుగడిచినా ఫలితం శూన్యం!**

**సొంత ఇల్లు లేని పేదలు ఎదురుచూపులు!!**

**అసాంఘిక,మందు బాబులకు అడ్డాగా మారిన గృహ పథకం!!**

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ (2బిహెచ్ కే) గృహ పథకం సొంత ఇల్లు లేని పేదల కోసం రూపొందించిన 100% సబ్సిడీ పథకం. ఇది 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు బెడ్ రూమ్ లు,హాల్,కిచెన్ తో కూడిన ఇండ్లను లబ్ధిదారులకు ఉచితంగా ఇల్లు అందించే పథకం. 2018 సంవత్సరంలో డబుల్ బెడ్ రూం ఇండ్లకు శంఖుస్థాపన చేశారు.తెలంగాణ రాష్ట్ర నివాసి అయి ఉండి , సొంత ఇల్లు ఉండకుండా, పేదరిక రేఖకు దిగువన ఉండాలి. ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రత్యేక కోటా ఉంది. బిఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలలో ఈ పథకం కింద





నక్కలపల్లి, బ్రాహ్మణ వెల్లంల , ఔరవాణి గ్రామాలకు డబల్ బెడ్రూం ఇల్లు నిర్మించారు. నక్కలపల్లి గ్రామంలో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లు గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేశారు. గత 2025 సంవత్సరంలో మౌళిక వసతుల కల్పన కొరకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంఖుస్థాపన చేసి కూడా సంవత్సరం దాటి పోయింది. మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ,రోడ్ల భవనాలు శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి బ్రాహ్మణ వెల్లంల స్వంత గ్రామంలో 156 ఇండ్లు అదేవిధంగా మంత్రి ప్రక్క గ్రామం అయిన జౌరవాణిలో 80 డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించారు. ఇప్పటికే 12 సంవత్సరాలు దాటిన లబ్ధిదారులకు



పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లపైకి చెట్ల తీగలు, మట్టి ,డ్రైనేజీ వ్యవస్థ కూలిపోవడం,కిటికీ అద్దాలు పగిలి ఉండడం ,డోర్లు పగిలి ఉన్నాయి. ఇదే అదనుగా పోకిరీలు మందు బాబులకు అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగ పడుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఇప్పటికైనా ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మౌలిక వసతులను కల్పించి సాధ్యమైనంతవరకు త్వరగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల కేటాయింపులో వివక్ష?

## గుండాల బీఆర్ఎస్ సర్పంచ్‌లు కలెక్టరేట్ ముట్టడి –సమాన నిధుల కోసం డిమాండ్

గుండాల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష జరుగుతోం



దని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు మాత్రమే నిధులు మంజూరు చేసి, బీఆర్ఎస్ సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం రాజకీయ పక్షపాతానికి నిదర్శనమని మండిపడ్డారు.ఈ విషయంపై గుండాల మండలానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు సమిష్టిగా జిల్లా కలెక్టరేట్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.మాజీ జడ్పీటీసీ మందాడి రామకృష్ణ రెడ్డి గడ్డమీది పాండరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.
సర్పంచ్‌లు మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధి రాజకీయ పార్టీల ఆధారంగా కాకుండా సమానత్వంతో జరగాలని పేర్కొన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు,మౌలిక వసతుల అభివృద్ధికి ఎంతో ముఖ్యమని గుర్తుచేశారు.అలాంటి కీలక పథకంలో పక్షపాతం చూపడం వల్ల గ్రామాల అభివృద్ధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మహోదయ్, సుధాకర్,లిల్లీ,గణేష్, మహేష్,కవిత,శ్రీనివాస్, అనిత,శ్రీనివాస్,జక్కుల రమణమ్మ,చిప్పలపల్లి యాదమ్మతో పాటు నాయకులు నగేష్, మొగులాల్,పెద్దిరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.నిధుల కేటాయింపులో వివక్షను వెంటనే నిలిపివేసి,అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని జిల్లా అధికారులను కోరారు.సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ స్కూల్లో సైన్స్ ఫెయిర్

కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని గణేష్ నగర్ లో గల శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ స్కూల్ లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎస్టీవో ప్రెసిడెంట్ భూపాల్ రెడ్డి,



అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేందర్ ఈజిఎం మురళీకృష్ణ పాల్గొన్నారు . వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు.జీవులు ఎలా చలిని తట్టుకుంటాయో తెలుసుకోవడమే సైన్స్ అని వారు వివరించారు. విద్యార్థులు చేసిన నమూనాలు పరిశీలించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దండ వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ వీరారెడ్డి,గోపాలకృష్ణ, ప్రవీణ్, డీన్ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో తోడ్పడుతా: ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి

నిడమానూరు, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):



మండలంలోని ఊట్కూరు గ్రామంలో శనివారం స్త్రీ, శిశు సంక్షేమ భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు మంకెన చిన్న కోటిరెడ్డి హాజరై భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఊట్కూరు గ్రామంలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.20 లక్షలు వ్యయమంతో స్త్రీ,శిశు సంక్షేమ భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ , గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ గ్రామపంచాయతీలలో గ్రామాల అభివృద్ధిలో తన వంతు కృషి ఉంటుందని,గ్రామాభివృద్ధిలో తోడ్పడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమేటి వసుమతి నర్సింహ, ఉప సర్పంచ్ బుచ్చాల నాగార్జున, మాజీ పాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ బత్తిని రాధా నరేందర్,రైతు బందు సమితి అధ్యక్షులు మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వార్డ్ మెంబర్స్ నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ మమత మహేష్, బాసిపాక రూపవిజయ్,గ్రామ సీనియర్ నాయకులు,నర్సింగ్ నర్సింహా,నర్సింగ్ రవి,నర్సింగ్ నరేష్,పాములూరి నర్సింహాచారి, బోల్లేపల్లి రామయ్య,బత్తిని



లింగయ్య,బత్తిని నర్సింహా,బొడ్డు కృష్ణయ్య,నర్సింగ్ నారాయణ, ఎలిజాల నాగయ్య,ఎలిజాల వెంకటయ్య,బసిపాక నవీన్, నర్సింగ్ బక్కయ్య,వివోలు ఉప్పరి మొగలయ్య ,పాతనబోయిన వెంకటేశ్వర్లు,నర్సింగ్ జానయ్య, ఎర్రి పోతుల వెంకటేశం,తదితరులు, పాల్గొన్నారు.

# ఎర్రబెల్లిలో ఎమ్మెల్సీ నిధులతో విధి బల్బు ఏర్పాటు

నిడమానూరు,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి): మండలంలోని ఎర్రబెల్లి గ్రామ పంచాయతీకి వీధి దీపాలు కోసం శనివారం నల్లగొండ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ నిధులు నుంచి రూ.5లక్షలు ఎర్రబెల్లి గ్రామానికి మంజూరు చేశారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ ఐతగోనిమధు ఉపసర్పంచ్ కందుకూరి నవీన్ లు మాట్లాడుతూ మార్చి 7-10వరకు ఎర్రబెల్లి గ్రామ శివారులో వేంచేసియున్న శ్రీ లింగ మ ంతుల స్వామి జాతర స ంద ర ్భంగా గ్రామానికి తెల ంగాణ ,



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున రానున్న సందర్భంగా గ్రామంలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలుగకపోవడంతో విషయాన్ని నల్లగొండ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కు సమాచారం అందించగా వెంటనే స్పందించి ఎర్రబెల్లి గ్రామ పంచాయతీకి ఎమ్మెల్సీ రూ.ఐదు లక్షలు నిధులు మంజూరు చేయడంతో ఎర్రబెల్లి గ్రామ పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.అదేవిధంగా గ్రామంలో మిగతా లైట్ల కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి వీధిదీపాలు ఏర్పాటు చేశారు.

# పుట్టిన ఊరికి సేవ కోసమే... ఉచిత వైద్య శిబిరం

**భారీగా తరలివచ్చిన ప్రజలు**

**750 మందికి పైగా ఉచిత పరీక్షలు**

**మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి) పుట్టిన ఊరికి సేవ చేయడం కోసము ఉచిత వైద్య శిబిరం మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తెలిపారు.శనివారం జానారెడ్డి విద్యను బోధించిన



పాఠశాల ఎంపీ రఘువీర్ రెడ్డి విద్యను అభ్యసించిన అనుముల ప్రాథమిక పాఠశాలలో నిత్య వెల్ఫేర్ సొసైటీ వారి సౌజన్యంతో కుందూరు ఇషాన్విరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వైద్య శిబిరంలో అనుముల హాలియా మున్సిపాలిటీకి చెందిన సుమారు 750 మంది షుగర్ బిపి డెంటల్ కంటి సమస్యలు ఉన్న ప్రజలు విచ్చేసి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి డాక్టర్లు ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి కూతురు ఇషాన్విరె



డ్డిని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,నిత్యా వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్ జి జి రాజు,ఇండియన్ స్కూల్ ప్రిన్సిపల్, కాకునూరి నారాయణ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ ఆంజనేయులు,దేపావత్ ప్రసాద్ నాయక్,ఎడవల్లి మేరి రంజిత్,నకరేకంటి అన్నపూర్ణ సైదులు,చిట్టిప్రోలు కరుణ సాగర్, బొంగరాలు ఏసు రాజు,మజహార్ మొయినుద్దీన్,పొదిల కృష్ణ, మహమ్మద్ బాబుద్దీన్,కృష్ణారెడ్డి, తక్కెళ్ళపల్లి సైదులు,గడ్డం రమణయ్య,షేక్ అన్వరుద్దీన్, సింగారపు నగేష్,పోలే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి సొసైటీని ముట్టడించిన రైతులు





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి సొసైటీలో యూరియా కోసం సొసైటీని ముట్టడించిన రైతులు. సరిపడా యూరియా నిలువలు అందుబాటులో ఉంచాలని పాత పద్ధతిలోనే యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇందల్వాయి సొసైటీని శనివారం ముట్టడించి సుమారు రెండు గంటలు ధర్నా నిర్వహించారు యూరియా యాప్ ను రద్దు చేయాలని వారు నినాదాలు చేశారు ప్రైవేట్ ఎరువుల వ్యాపారులు క్రిమ్ సంహారిక మందులు ఇతర ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని షరతులు పెడుతున్నారని ఆరోపించారు పంటలు వేసి రెండు నెలలు గడుస్తున్న యూరియా ఇంతవరకు బుకింగ్ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఏ ప్రభుత్వం వచ్చినా రైతుల పరిస్థితి అగోచారమే అని రైతులు లబోదిబోమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఘటన స్థలానికి ఎస్సై సందీప్ ఏవో శ్రీకాంత్సంఘటన స్థలానికి చేరుకుని షర్తులు విధించకుండానే రైతులకు యూరియా అందించాలని ఆదేశించినట్లు ఏవో తెలిపారు

### ఉషాజ్యోతి ఉన్నత పాఠశాలలో
## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉషాజ్యోతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ గిరి బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి, సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గిరి బాబు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశోధనాత్మక ఆలోచనలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలను ఆసక్తిగా తిలకించి, వారి ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ టీచర్ వి. అన్వేష్ , ప్రధానోపాధ్యాయురాలు రూపశ్రీ ఉపాధ్యాయులు సౌందర్య, నిరోష, సుమలత, భార్గవి, వినిత, స్రవంతి, రవీన, నికిత, రూపాలి, హంస, వీణ విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### ఐటిఐ కళాశాలను
## సందర్శించిన గ్రామ సర్పంచ్ హారిక



**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్‌లో గల ప్రభుత్వ ఐటీఐ కళాశాలను కమ్మర్ పల్లి గ్రామ సర్పంచ్ హారిక, ఉప సర్పంచ్ అశోక్, వార్డ్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీఐలో ఏర్పాటు చేసిన ఆధునిక టెక్నాలజీ సెంటర్‌ను పరిశీలించారు. అక్కడ అందిస్తున్న వివిధ రకాల కోర్సుల వివరాలను ఫ్యాకల్టీ సభ్యులు వారికి వివరించారు. కళాశాలలో ప్రస్తుతం ఆరు రకాల లాంగ్ టర్మ్ కోర్సులు మరియు మూడు రకాల షార్ట్ టర్మ్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కోర్సుల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, మా గ్రామంలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఈ కోర్సుల గురించి మైక్ ద్వారా ప్రచారం చేసి తెలియజేస్తామని చెప్పారు. ఇంకా ఎక్కువ మంది యువతను ఈ కోర్సుల్లో చేరేలా ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం. కోటి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

### జాతీయ సైన్స్ దినోత్సవం
## సందర్భంగా విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నల్లవెల్లి లోని జ్ఞాన సరస్వతి పాఠశాల" లో సైన్స్ ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటిచెప్పుతూ పలు శాస్త్రీయ నమూనాలు వినూత్న ప్రయోగాలను ప్రదర్శించారు. ఇంత చిన్న వయసులోనే విద్యార్థులు గొప్ప గొప్ప శాస్త్రీయ ప్రయోగాలు చేయడం గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ సాంబారి మోహన్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పౌర హక్కుల దినోత్సవం



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 28 బిక్కనూరు (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలం ఇసనపల్లి గ్రామంలో ఈ శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేకల రాములు, షెడ్యూల్ కులాల సంఘ నాయకులు రాములు, సభ్యులు గిరిధవర్ బాలయ్య లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... ప్రతి మనిషికి ఉండాల్సిన సామాజిక హక్కులను గురించి తెలుసుకొని బాధ్యతయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, జి పి ఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి సుమీదారెడ్డి, కానిస్టేబుల్ వినయ్ కుమార్, రమేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.



## తాళ్లరామడ్గులో ఘనంగా సీతారామచంద్ర ఆలయం 10వ వార్షికోత్సవం




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 28 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం తాళ్లరామడ్గు గ్రామంలోని సీత రామచంద్ర ఆలయం 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంలో కళకళలాడింది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వేడుకలకు ఆలయ శాశ్వత చైర్మన్ బచ్చు పురుషోత్తం, ఆలయ కమిటీ చైర్మన్ బాకారం రవి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గడీల శ్రీరాములు మాట్లాడుతూ గ్రామ దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు నిలయాలని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ఆలయాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.అనంతరం శాశ్వత ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం, గడీల రాములు కలిసి దేవాలయ విశిష్టత, ఆలయ నిర్మాణం నుంచి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు మహాప్రసాదం అందజేశారు. గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## సిరికొండ మండల సర్పంచులకు ఘన సన్మానం





**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 28 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని సర్పంచులకు శనివారం తాళ్లరామడ్గు గ్రామంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తాళ్లరామడ్గు గ్రామంలోని సీత రామచంద్ర ఆలయం శాశ్వత చైర్మన్ బచ్చు పురుషోత్తం, ఆలయ కమిటీ అధ్యక్షుడు బాకారం రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గడీల శ్రీరాములు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. పారదర్శక పాలన, ప్రజలతో సమన్వయం, అభివృద్ధి పనుల పట్ల నిబద్ధత ఉంటే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా నిలుస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధికి వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో తాళ్లరామడ్గు గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

### చిన్న మల్లారెడ్డి గ్రామంలో
## యశోద హాస్పిటల్ వైద్య శిబిరం పాల్గొన్న సర్పంచ్ లక్ష్మి రాజు




**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** చిన్న మల్లారెడ్డి గ్రామంలో ప్రముఖ వైద్య సంస్థ యశోద హాస్పిటల్ (సికింద్రాబాద్ బ్రాంచ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజల విశేష ఆదరణతో ఘనవిజయాన్ని సాధించింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య శిబిరానికి ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మి రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య శిబిరం నిర్వహించడం పట్ల వారు వైద్య సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు, నియమిత వ్యాయామం ప్రాముఖ్యత గురించి వివరించారు. సర్పంచ్ లక్ష్మి రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని, చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం వల్ల అనేక మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం సంతోషకరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరారు.ఈ వైద్య శిబిరం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఆరోగ్య చైతన్యానికి కొత్త ఊపునిచ్చిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ ప్రైవేట్ పనులకు..?
### – కిరాయికి ఇచ్చారా.. వాడుకున్నారా..?



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్ ప్రైవేట్ పనులకు వినియోగించబడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది వ్యక్తులు తమ స్వంత వ్యవసాయ, నిర్మాణ పనుల కోసం జీపి ట్రాక్టర్‌ను ఉపయోగించుకుంటున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన గ్రామపంచాయతీ ఆస్తులను కేవలం గ్రామాభివృద్ధి, శుభ్రత, చెత్త తరలింపు వంటి ప్రజాపనుల కోసమే వినియోగించాల్సి ఉండగా, వాటిని ప్రైవేట్ అవసరాలకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని గ్రామస్తులు అంటున్నారు. "ట్రాక్టర్‌ను కిరాయికి ఇచ్చారా..? లేక కొంతమంది ప్రభావశీలులు వాడుకుంటున్నారా..?" అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామపంచాయతీ సిబ్బంది ప్రమేయంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల అనుమతి లేకుండా ట్రాక్టర్ వినియోగం ఎలా జరుగుతోందన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే పై అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.గ్రామపంచాయతీ ఆస్తుల దుర్వినియోగంపై అధికారుల స్పందన ఏమిటో వేచి చూడాల్సి ఉంది.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 28 బిక్కనూరు (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామ సర్పంచ్ జ్యోతి సంతోష్ గౌడ్ శనివారం రోజు ఉపాధి హామీ పథకాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా పనులకు ఎంతమంది హాజరవుతున్నారు, ఏ మేరకు పనులు జరుగుతున్నాయి, ఒక రోజుకు వేతనం ఎంత చెల్లిస్తున్నారు అని పరిశీలించి ఉపాధి కూలీలకు మజ్జిగ అందించడం జరిగింది. అదేవిధంగా ఫీల్డ్ ఆఫీసర్లకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

## దేవునిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలీసుల అవగాహనా కార్యక్రమం





**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 28: ప్రజా జ్యోతి** దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం "అరైవ్--అలైవ్", మైనర్ డ్రైవింగ్ నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర సామాజిక అంశాలపై విస్తృత అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు దేవునిపల్లి సబ్--ఇన్స్పెక్టర్ శ్రీ రంజిత్ గారి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, చిన్న వయసులో వాహనాలు నడపడం ఎంత ప్రమాదకరమో వివరించారు. "అరైవ్--అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరానికి గురైన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే షీ టీమ్ సహాయం కోసం 8712686094 నంబర్‌ను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో డైల్ 100కు కాల్ చేయాలని సూచించారు.పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీ సాయిలు పాటలు, ప్రసంగాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం నింపారు. షీ టీమ్ పీసీ శ్రీభాను కూడా విద్యార్థినులకు ప్రత్యేక సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీ గంగాకిషన్ గారు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.పోలీసులు మాట్లాడుతూ, "చిన్న పొరపాట్లు కూడా జీవితాలను ప్రభావితం చేస్తాయి. మంచి లక్ష్యంతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## నాల్గవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పరీక్షలు

- ఇంటర్మీడియట్ విద్యాధికారి- మాధవి



మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 28: ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఇంగ్లీష్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 4869 గాను 4799 విద్యార్థులు శనివారం హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 540 గాను 525 విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా ఇంటర్మిడియట్ విద్యాధి కారి మాధవి తెలిపారు. జిల్లాలో నాలుగవ రోజు హాజరు శాతం 98.42 % గా నమోదైంది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ తెలిపారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ ఆర్డీవో రమాదేవి





మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 28: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెదక్ లో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రా లను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆర్ డి ఓ స్పష్టం చేశారు.

## రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతుబంధు ఎప్పుడు ఏస్తావ్ రేవంత్ రెడ్డి - మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య



నంగునూర్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):- రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను పూర్తిగా విస్మరించారని రైతులకు రైతుబంధు ఎప్పుడు వేస్తాఓ చెప్పాలని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మాజి ఏఎంసి వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని పాలమకుల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇప్పటివరకు రైతుబంధు వేయడం లేదని రైతులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతుబంధు వేయాలన్నారు లేనిపక్షంలో మండల కేంద్రమైన నంగునూరులో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రైతు బంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు ఎరువులను విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదాని రైతులకు రైతుబంధు వేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు అలాగే రైతులకు యూరియా అందించ లేకపోతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైదన్నారు. ఈ కార్యక్రమం లో గంగుల రవి శామంతుల కనకరాజు ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నంగునూరు, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):- తమతో కలిసి చదువుకుని చనిపోయిన తోటి విద్యార్థి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. తమకు తోచిన ఆర్థిక సాయం చేసి ఆత్మీయ స్నేహితుడికి నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గుండా రజనీకర్ మూడు రోజుల కిందట అనారోగ్యంతో మరణించారు. గుండా రాజుతో కలిసి నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న తోటి విద్యార్థులు శుక్రవారం గుండా రజనీకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రజనీకర్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తక్షణ సాయం కింద రూ.21,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఆపద సమయంలో ఆదుకునే వారే ఆత్మీయ స్నేహితులని నిరూపించారు. ఈ సందర్భంగా రజనీకర్ తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుని బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాకూరి శ్రీనివాస్ రెడ్డి, బూరుగు(మద్దూరు) కృష్ణ, అర్షం నవీన్ కుమార్, పరకాల మహేందర్ రెడ్డి, కారంపూరి మల్లేశం, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ అనగోని పరుశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట రోగ నిర్ధారణ కార్డు

- ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో పంపిణీ

చిన్నకోడూరు, ఫిబ్రవరి28,(ప్రజా జ్యోతి)- స్థానిక రైతులకు పంటల రోగాలను ముందస్తుగా గుర్తించి సరైన నివారణ చర్యలు తీసుకునేందుకు పంట రోగ నిర్ధారణ కార్డులను ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్పీఓ చైర్మన్ ఏలేటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూపంటలపై వచ్చే తెగుళ్లు, పురుగుమందుల సరైన వినియోగం, పోషక లోపాల లక్షణాలు వంటి అంశాలను ఈ కార్డులో స్పష్టంగా తెలుస్తుందన్నారు రైతులు పంటల్లో మార్పులు గమనించిన వెంటనే కార్డు ఆధారంగా సమస్యను గుర్తించి రోగ నివారణకు మందులను పిచికారీ చేసుకోవచ్చున్నారు.రైతుల ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచడమే లక్ష్యమని తెలిపారు. రసాయనాల అధిక వినియోగాన్ని తగ్గించి సమగ్ర కీటకనాశక విధానాలను పాటించాలని రైతులకు సూచించారు.ఐకార్,ఐఐవిఅర్,క్రాప్ సింక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా రైతులకు కార్డులు, డిస్క్‌ను అందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, కిష్టారెడ్డి, రైతులు రోశయ్య, బాల్ రాజు,తదితరులున్నారు.



## పట్టణంలోని సిటీ సెంటర్‌లో గల పాలశితిలి కర్ణ కేంద్రంలోని కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలమును ఆక్రమించిన భూభాకా సూరున్ని ఎందుకు పట్టించుకోవడం లేదు

- రెవిన్యూ, మునిసిపల్ అధికారులు చెప్పాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు డిమాండ్





జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలోని మిల్క్ సెంటర్ స్థలాని పెద్ద కబ్జా కోరు ఆక్రమించిన పాటించుకొని రెవే న్యూ మారయూ మునిసిపల్ అధికారులు నోరు ఎందుకు మేద పడం లేదో చేప్పాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కే. నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు.జహీరాబాద్ పట్టణంలో సుమారుగా ఆరువై సంవత్సరాల క్రితం 1973 సంవత్సరంలో 147సర్వే నెంబర్లు మిల్క్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వాటికీ అద్దులు నిర్ణయించి అక్కడ మిల్క్ సెంటరను ఎరుపాటు చేశారు. కానీ పక్కన ఉన్న 146కు సంబంధించిన భూస్వామి తన సర్వే నంబర్ భూమి హద్దులు దాటి 147 మిల్క్ సెంటర్ స్థలాన్ని ఆక్రమించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. భూమి ఎంత వరకు వున్నది అనేది తెలియదా అద్దులు వేసినపుడు ఎక్కడ వున్నారు ఆయన గత 2013 సంవత్సరంలో అట్టి భూమిని ఆక్రమించుకోవాలని జెసిబి పెట్టి కూడా తవ్వించడంతో అట్టి పనిని ఆపి వేయడం జరిగింది. తిరిగి 2018 సంవత్సరం లో అధికారులు సర్వే నిర్వహించి ఇది ప్రభుత్వ స్థలము అని తెలిపారు. ఇప్పుడేమో రెవెన్యూ అధికారులు మీ భూమి హాస్పిటల్ స్థలంలోకి పోయిందేమో అనడం విడురంగ వుంది అసలు మునిసిపల్ పర్మిషన్ లేకుండా రాత్రికి రాత్రి చుట్టురా కంచె వెయ్యడం ఏమిటి అందులో భూస్వామి అంత భయం వున్నవారు. ఐతే ఎందుకు మధ్యాహ్నం కంచె వేయలేదు రాత్రికి రాత్రి ఎందుకు వేశారు. మున్సిపాల్ అధికారులకు తెలియకుండా మరియు రెవెన్యూ అధికారులకు తెలియ కుండా వారి పర్మిషన్ లేకుండా అట్టి స్థలాన్ని కబ్జాచేశారు అలాంది రైతులకు ఇబ్బందులు కల్గించే విదంగా మధ్యలో కంచె వేసి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు వెంటనే రెవెన్యూ మరియూ మునిసిపల్ అధికారులు మిల్క్ సెంటర్ మేనిజర్ గరులు అట్టి స్థలాన్ని రి సర్వే చేయించి రైతులకు మేలు జరిగే విధముగా ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వారికి ఇబ్బందులు కల్గకుండా చూడాలని అయన అన్నారు వెంటనే అయొక్క కాంచను తొలగించి అట్టి ప్రభుత్వ స్థలమును స్వదిన పార్చుకోవాలని రైతులకు దారి ఇవ్వాలని అయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరుపున మునిసిపల్ మరియూ రెవెన్యూ కార్యాలముందు ధర్నాకు దిగుతామణి ఆయన హెచ్చరించారు.

## కందకం స్థలంలో దర్జాగా భవనాలు

- 65 నెంబర్ హైవేపై హైకోర్టు ఆదేశాలు బేఖాతర్
- కన్నెత్తి చూడని కమిషనర్ - రూ. వందల కోట్ల విలువైన మున్సిపల్ స్థలంలో అక్రమార్కుల తిష్ట
- కబ్జాలు అక్రమ నిర్మాణాలతో అధికారులకు కాసుల వర్షం?








కలెక్టర్ మేడం మీరు కాస్తా(ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా సదాశివపేట బల్లియా పై దృష్టి పెట్టండి అంటూ పట్టణ ప్రజలు కోరుతున్నారు. మునిసిపాలిటీలో 65వ జాతీయ రహదారిని అనుకొని రూ. వందల కోట్ల విలువచేసే ప్రభుత్వానికి చెందిన (కందకం) స్థలంలో ఎలాంటి తాత్కాలిక శాశ్వత నిర్మాణాలు జరపరాదని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు అక్రమార్కులు, రాజకీయ పార్టీల నాయకులు వారి అనుచరులు గడిచిన ప్రత్యేక అధికారి పాలనలో భారీ భావన నిర్మాణాలకు తెర లేపారు. మా పార్టీ అధికారంలోకి వచ్చింది కదా..! అని కొందరు (కందకం) ఖాళీ స్థలంలో దొడ్డిదారిలో ఇంటి నంబర్లు మంజూరు చేయించుకొని అప్పటివరకు ఉన్న వారి తాత్కాలిక నిర్మాణాలను తొలగించి భారీ కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారు. ఇదంతా అధికార కళ్ల అధికారుల కళ్ళముందే జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు.

**ఇంటి నంబర్ల కేటాయింపు..**

ప్రభుత్వానికి చెందిన కందకం స్థలంలో ఇంటి నెంబర్లు కేటాయించ రాదని నిబంధనలు ఉన్నప్పటికీ మున్సిపల్ రెవెన్యూ విభాగంలో ఓ కీలక అధికారి కందకం స్థలంలో కబ్జాలు పెట్టిన అక్రమార్కుల నుండి భారీ మొత్తంలో డీల్ చేసుకొని ఇంటి నంబర్లు కేటాయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**రెసిడెన్షియల్ అనుమతులతో..**

పట్టణంలో రెసిడెన్సిలా అనుమతులు తీసుకొని కొందరు భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు ముఖ్యంగా జాతీయ రహదారి వెంట కొందరు బడా వ్యాపారులు బడా రాజకీయ నాయకుల అనుచరులు రెసిడెన్షియల్ పేరిట తక్కువ ఫీజు చెల్లించి మున్సిపల్ అనుమతులు పొంది అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల బిల్డింగులు, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలకు నిబంధనలు కూడా పాటించడం లేదు సెట్ బ్యాక్ లేకుండానే బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు ఇలాంటి భవనాల్లో షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేస్తుండగా కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా ఉండడం లేదు.

**ట్యాక్స్‌ల్లో చేతివాటం..**

రెసిడెన్షియల్ అనుమతులు పొంది భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారుల నుండి నిబంధన మేరకు వసూలు చేయాల్సిన ఆస్తి పన్నుల్లో రెవెన్యూ విభాగంలోని ఓ కీలక అధికారి తన చేతివాటాన్ని ప్రదర్శించి భారీ భవనాల నుండి తక్కువ మొత్తంలో టాక్సు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో 65వ నెంబర్ జాతీయ రహదారిని అనుకొని ఉన్న ఓ అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్ లో 35 సముదాయాలు ఉన్నప్పటికీ రెవెన్యూ విభాగంలోని సదరు కీలక అధికారి ముందుగా రూపాయలు ఎనిమిది లక్షల టాక్స్ విధించి ఆ తర్వాత ఏకంగా రూపాయలు నాలుగు లక్షల వరకు టాక్సు తగ్గించడంలో అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ అధికారి పట్టణంలో టాక్స్ ల వసూళ్లలో అనేక అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు పట్టించుకోని సదాశిపేట పట్టణంలో కబ్జాకు గురవుతున్న వందల కోట్ల విలువైన కందకం సర్కారు స్థలాన్ని కాపాడి అక్రమ నిర్మాణాలు, భారీ భవనాలు ఇండ్ల నుండి వసూలు చేసే టాక్స్ ల వసుళ్లలో చోటు చేసుకున్న అవినీతిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు మాజీ కౌన్సిలర్లు కోరుతున్నారు.






## హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి

- అతివేగమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం
- పరేడ్‌లో భాగంగా రోడ్డు భద్రతపై సూచనలు చేసిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్






మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 28 : మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరేడ్‌కు హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి, అధికారులు మరియు సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం (ఫిజికల్ ఫిట్‌నెస్) ఎంతో అవసరమని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పోలీస్ సిబ్బందిని అదనపు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. “ఆరైవ్ అలైవ్ -- 2026” రెండవ విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి, నిర్ణీత వేగ పరిమితుల్లో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. అతి వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో యువత శాతం అధికంగా ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు.యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.సిబ్బంది ఇంటి నుండి విధులకు బయలుదేరి క్షేమంగా తిరిగి ఇంటికి చేరే వరకు వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తారని గుర్తుచేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడిపి, తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. చివరగా సిబ్బందితో కలసి ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, సీఐలు జార్జ్, శ్రీ మహేష్, కృష్ణమూర్తి, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు మీరే

- ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు
- పంచాయతీరాజ్ శాఖ ద్వారా సర్టిఫికెట్లను అందించిన అధికారులు
- శిక్షణ తరగతులలో సహకరించిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు చెప్పిన ఎంపీడీవో



**తాండూరు ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు కూడా భాగస్వాములు అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూర్ ఎంపీడీవో విశ్వ ప్రసాద్, పలువురు అధికారులు వార్డు సభ్యులకు సూచించారు. గత ఐదు రోజులుగా జరిగిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు నేటితో ముగిశాయని వివరించారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన శిక్షణ పూర్తి చేసుకున్న పలు గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్ల సమక్షంలో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ వార్డు సభ్యులు తమ తమ బాధ్యతలను గుర్తించుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్గే ష్ పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్,పటేల్ విజయకుమార్, బెల్కటూ రు గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి,నారాయణ, పలు గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు విష్ణు వర్ధన్ రెడ్డి, వడ్డె రవి, గూడెపు శ్రీనివాస్, హేమలత,తుపాకుల బస్సప్ప, బక్కప్ప, ప్రవీణ్, పలువుర్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు అధికారులు ఉన్నారు.

## కాకతీయ గ్రూప్ హయత్ నగర్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం

- కాకతీయ స్కూల్ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సీతారాం రెడ్డి






**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తారని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రతి సంవత్సరం కాకతీయ స్కూల్ హయత్ నగర్ లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకుంటార న్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సీతారాం రెడ్డి అన్నారు. శనివారం హయత్ నగర్ బ్రాంచ్ కాకతీయ పాఠశాలలో నీలాద్రి హాస్పటల్ హయత్ నగర్, ఐజోన్ ఐ హాస్పిటల్ సంతోష్ నగర్, హెల్తీ మౌత్ సొల్యూషన్స్ డెంటల్ క్లినిక్ సహకారంతో కాకతీయ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాకతీయ గ్రూప్ హయత్ నగర్ ప్రిన్సిపాల్ ఎన్.సతీష్ చంద్ర ఉచిత వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులకు కంటి పరీక్షలు, దంత పరీక్షలు,సాధారణ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులతో పాటు కళ్ళజోడు వారికి అవసరమైన వైద్య ఆరోగ్య సలహాలు అందజేయడం జరిగింది. అనంతరం వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలకు జన్మనిస్తే,ఆ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చే బాధ్యత తమ స్కూల్ యాజమాన్యం తీసుకుంటుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే లక్ష్యంతో చదువుతోపాటుగా అన్ని రంగాల్లో రాణించేలా వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.సతీష్ చంద్ర ఉచిత వైద్య శిబిరాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. విద్యార్థుల సమస్యలను దగ్గరుండి తెలుసుకొని వైద్యుల దృష్టికి ఈ విషయాలను తీసుకువెళ్లారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన నీలాద్రి హాస్పటల్ హయత్ నగర్ చైర్మన్ లు పిసాటి జితేందర్ రెడ్డి, పిసాటి ఉపేందర్ రెడ్డి, మేనేజర్ లింగం సందీప్ కుమార్ కు,ఐజోన్ ఐ హాస్పిటల్, హెల్తీ మౌత్ సొల్యూషన్ డెంటల్ క్లినిక్ యాజమాన్యానికి కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ శ్రీనివాస శర్మ, రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య సాయి నగర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ శ్రీ చైతన్య సాయి నగర్ బ్రాంచ్ లో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజనీదేవి తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు ఏజీఎం వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాలు అన్వేషణ జిజ్ఞాసను పెంపొందించడానికి ఈ సైన్స్ డే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ వ్యర్థాల నిర్వహణ మరియు సౌరశక్తి వినియోగం మానవ శరీర అవయవాల సౌర శక్తి వినియోగం, మానవ శరీర అవయవాల అంతర్నిర్మాణం వాటి విధులు నియంత్రణ, వివిధ రసాయనాల కలయికతో రంగురంగుల ప్రపంచాన్ని ఆవిష్కరించడం, వంటి విషయాలపై విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు వారి సృజనాత్మకతకు అద్దం పట్టాయని ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ రెడ్డి, రవితేజ,హైస్కూల్ కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమరీ కోఆర్డినేటర్ పరిమళ, డీన్ రఘుపతి, సి బ్యాచ్ ఇన్చార్జి సోమయ్య, ప్రైమరీ ఇన్చార్జి స్వరూపారాణి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి మాధవి, ఏవో ప్రమోద్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళలకు ప్రోత్సాహం

- తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వసంత కుమారి
- ఉమెన్ ఇన్ సైన్స్- కేటలైజింగ్ వికసిత్ భారత్ అంశంపై వేడుకలు





**తాండూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా "ఉమెన్ ఇన్ సైన్స్- కాటలైజింగ్ వికసిత్ భారత్" అనే ప్రధాన అంశంపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.ఎ.వసంతకుమారి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళా శాస్త్రవేత్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. శాస్త్రసాంకేతిక రంగాల్లో మహిళలు మరింత ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు, ప్రసంగాలు, చర్చా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మన్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మొహమ్మద్ సులైమాన్ అహ్మద్, అకాడెమిక్ కోఆర్డినేటర్ ఎస్. మహేందర్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు డా. డి. నారాయణరావు, జి. సంగమేశ్వర్, బి. బాబు, కె. కృష్ణ, కుమారి పి. స్వప్న, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మమతా సాందిల్, విశాల, సత్యలక్ష్మి, కళావతి, కె. మణిక్యప్ప, ఎం.ఎ.,మక్బుల్, అమర్‌నాథ్, షబాజ్ బేగం, ఎం.డి. జహీర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహణ

- శాస్త్రీయ విజ్ఞానమే విద్యార్థుల ప్రగతికి సోపానం - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బంట్వారం సర్పంచ్ డి,మల్లేశం







**బంట్వారం,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** శాస్త్రీయ విజ్ఞానమే విద్యార్థుల ప్రగతికి సోపానమని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బంట్వారం సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం అన్నారు, మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం నాడు ప్రిన్సిపల్ వెంకటేశం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ గ్రామాల సర్పంచులు దుర్గంచెరువు మల్లేశం, జ్యోతి సంజీవరెడ్డి, బాలయ్య, సంజీవయ్య,లక్ష్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గం చెరువు మల్లేశం మాట్లాడుతూ,,, విద్యార్థుల ప్రగతికి శాస్త్రీయ విజ్ఞాన పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. సర్ సివి రామన్ చేసిన పరిశోధనలు నేటి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞానమేలాను చూసి ప్రశంసించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ వెంకటేశం మాట్లాడుతూ,,, మారుమూల బంట్వారం మండల కేంద్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వారికి విలువలతో కూడిన సమాజంలో జరుగుతున్న అంశాలను సైతం వారికి వివరిస్తూ భవిష్యత్తులో వారు వివిధ రంగాలలో అభివృద్ధి చెందేలా ఇప్పటినుండి వారికి ఆయా అంశాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు,అనంతరం వివిధ గ్రామాల సర్పంచ్ లందరికీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆనంద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్ దినోత్సవ వేడుకలు







- అటల్ టింకరింగ్ ల్యాబ్ ఫెస్ట్ అంశంపై విద్యార్థుల ప్రయోగాలు
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు
- విద్యార్థులను అభినందించిన ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి
- ఐనెల్లి గ్రామ సర్పంచ్ గోవింద్

**తాండూరు ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం జిన్గుర్తి గేట్ సమీపంలోని ఐనెల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత నోబెల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. శనివారం రోజు వివిధ తరగతులకు చెందిన 25 మంది విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరిజ్ఞానంతో నూతన టెక్నాలజీని ఉపయోగించి పలు ప్రయోగాత్మకమైన పరికరాలు తయారు చేసి వివరించారు. ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించే అంశంపై వివరించారు. అదేవిధంగా హెల్మెట్ నూతన టెక్నాలజీతో తయారుచేసి వర్షాకాలంలో హెల్మెంట్ గ్లాస్ పై నీరు నిల్వకుండా ఉండేందుకు వైపర్ అమార్చితే ఎలా ఉంటుందో విద్యార్థులు ప్రయోగాత్మకంగా తయారుచేసి వివరించారు. అదేవిధంగా బ్యాటరీ సహాయంతో ఫ్యాన్ తయారు, సెన్సార్ ద్వారా డోర్ ఓపెన్ సిస్టం, తడి,పొడి చెత్తను వేరు చేసే టెక్నాలజీ, సెల్ఫోన్లో ప్రత్యేక కీల సాయంతో ఎలా షార్ట్ కట్ చేయాలో వివరించారు.

అదేవిదంగా వాహనాలను నడిపేవారు మద్యం సేవిస్తే వాహనం ఆన్ కాకుండా ఎలా ఉండాలో ఆ టెక్నాలజీని ఉపయోగించి చూపించారు. ఇలా అనేక నూతన విధానాలను రూపొందించి విద్యార్థులు వారి వారి ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐనెల్లి సర్పంచ్ గోవింద్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు మాలి పటేల్ హరీశ్వర్ రెడ్డి,గుంత బాష్పల్లి నాయకుడు దస్తప్ప గౌడ్, పలువురు పాఠశాల సిబ్బంది పలు విభాగాలను పరిశీలించారు.

అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలతో పాటు పలు అంశాలపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా దీపక్ తివారి బాధ్యతల స్వీకరణ







**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా దీపక్ తివారి శనివారం సాయంత్రం 6.00 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, ఎసిఎల్బి సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా, సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన అందిస్తానన్నారు. విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాల ఏర్పాటులో అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. శాఖలవారీగా, మండలాలవారీగా సమీక్షలు నిర్వహిస్తానని, చేపట్టిన అభివృద్ధి పనుల ఫోటోలు, పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ మంగీ లాల్, ఆర్డిఓ వాసు చంద్ర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, డిఆర్డిఎ శ్రీనివాస్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన డీఈ వేణుగోపాల్ రావుకు ఘన సత్కారం





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 28.(ప్రజా జ్యోతి) :** బోయినపల్లి డివిజన్ విద్యుత్ శాఖ డీఈ వేణుగోపాల్ రావు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ జంపన ప్రతాప్ హాజరై శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన అధికారులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. విధినిర్వహణలో వినియోగదారులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ డీఈ వేణుగోపాల్ రావు ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు.

బోయినపల్లి డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుదలకు ఆయన చేసిన కృషి విశేషమని, సమస్యల పరిష్కారంలో చురుకుదనంతో పనిచేశారని తెలిపారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సహచర అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ విభాగం అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు

- సకాలంలో వసూళ్లకు కమిషనర్ ఆదేశాలు



**పరిగి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** పరిగి పురపాలక సంఘం కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అధ్యక్షతన పన్నుల వసూళ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పన్నులు, వృత్తి--వ్యాపార లైసెన్సులు, నల్ల బిల్లుల వసూళ్లపై సమగ్రంగా చర్చించారు. పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని, సకాలంలో పన్నులు వసూలు చేయాలని వార్డు అధికారులు అలాగే బిల్ కలెక్టర్లకు కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పన్నులు చెల్లిస్తేనే సిబ్బంది జీతాలు చెల్లించడం సాధ్యమవుతుందని, అలాగే పరిగి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలమని ఆయన తెలిపారు. అందువల్ల పరిగి పట్టణ ప్రజలు పురపాలక సంఘానికి సహకరించి, విధిగా, సకాలంలో పన్నులు చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దశరథం, బిల్ కలెక్టర్లు తోపాటు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం



**మేడ్చల్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు అక్బర్జపేట్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహ నిర్మాణం చేసుకున్నటువంటి మాసబోయిన వెంకటేష్ నాగరాణిల ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఎల్లంపేట మున్సిపాలిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజ బొల్లారం పాషా ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. పేదలకు సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని, ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా తమ గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాలోత్ శాంతి రాజు నాయక్, పార్వతీ తారయ్య, విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ ముదిరాజ్, బాలేష్ యాదవ్, ప్రదీప్ రెడ్డి, రాజ బొల్లారం పాషా, మహంకాళి సురేష్, రఘురాం రెడ్డి, రెడ్డిపల్లి వెంకటేష్, సాయి, నాయకులు గుంటి రవి, గుంటి నరేష్, నాగేష్ గౌడ్, రాము, బాలరాజ్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుల్మోహర్ పార్క్‌లో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించిన రావుస్ స్కూల్





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి లోని గుల్మోహర్ పార్క్ కాలనీ రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ పొల్సాని ప్రభాకరరావు ప్రతి సంవత్సరం సైన్స్ ఫెయిర్ నిర్వహణకు విశేషంగా సహకరిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. శనివారం ఘనంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ ఆలోచన, సాంకేతిక నైపుణ్యం మరియు సామాజిక బాధ్యతను ప్రతిబింబించే విధంగా ప్రాజెక్టులను రూపొందించారు. సుమారు 100 ప్రాజెక్టులతో భారీగా ఈ ప్రదర్శన జరిగింది. విద్యార్థుల ప్రతిభను యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. ప్రదర్శించిన ప్రాజెక్టులలో అంధులకు సహాయపడే స్మార్ట్ బ్లైండ్ స్టిక్,ఆర్డినో యునో ఆధారంగా రూపొందించిన రోబోటిక్ ఆర్మ్, అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోరేందుకు ఉపయోగపడే స్మార్ట్ ఎమర్జెన్సీ ఎస్ ఓ ఎస్ అలారం పరికరం, అలాగే రక్తగ్రూప్ నిర్ధారణ ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

# వెలిచాలకు సీఎం అభినందనలు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెంచడంలో కీలక పాత్ర పోషించిన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



శనివారం హైదరాబాద్‌లో సీఎంను రాజేందర్రావు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఎన్నికల ఫలితాలు, పార్టీ పురోగతి, భవిష్యత్ వ్యూహాలపై చర్చించారు. గతంలో 0 స్థానాల నుంచి 14 సీట్లకు కాంగ్రెస్ ఎదగడం ప్రశంసనీయమని సీఎం పేర్కొన్నారు.ఓటమి చెందినా కృంగిపోకుండా ప్రజల్లోనే ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఎన్నికల వరకు అహర్నిశలు శ్రమించి పార్టీ గ్రాఫ్ పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేశారు.త్వరలో కరీంనగర్‌కి వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు రాజేందర్రావు తెలిపారు. మరింత ఉత్సాహంతో ముందుకు సాగి కరీంనగర్‌లో కాంగ్రెస్‌ను పటిష్టం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ "వందన్"

కరీంనగర్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)

స్థానిక వావిలాలపల్లిలోని మైదానంలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ వార్షికోత్సవ వేడుకలు "వందన్" పేరిట అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూహెచ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాస్, చొప్పదండి పురపాలక సంఘం చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను విశ్లేషణాత్మకంగా సాధన చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో





ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ వహించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. భారతదేశం సాంకేతిక రంగంలో వేగంగా అభివృద్ధి సాధిస్తున్నదని, విద్యార్థులు ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించుకొని పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు అవలంబిస్తున్న విద్యా విధానాలు ప్రశంసనీయమని, తెలంగాణ విద్యారంగంలో ప్రత్యేక స్థానం సంపాదించాయని అతిథులు అభినందించారు.విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. సంస్థ చారిత్రాత్మక విజయాలకు తోడ్పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా "రాను ముంబాయికి రాను", "మన తెలంగాణ రాష్ట్రం – మన బోనాలు మన పండుగ", "సువ్వి సువ్వి సువ్వాలమ్మ", "అవురా అమ్మకచెల్ల", "చక్ దే ఇండియా" తదితర నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోటస్ పాండ్ పాఠశాలలో ఘనంగా వీడుకోలు సమావేశం

జమ్మికుంట, ఫిబ్రవరి28 ( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం రాత్రి ఫేర్వెల్ పార్టీని ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు పాఠశాలలో గడిపిన పది సంవత్సరాల మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ తమ అనుభవాలను భావోద్వేగంగా పంచుకున్నారు.



ఉపాధ్యాయుల సేవలను కృతజ్ఞతాభివందనాలతో గుర్తు చేసుకున్నారు..ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం లోటస్ పాండ్ పాఠశాల ఆధునిక బోధనా విధానాలను అనుసరిస్తూ, ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )



కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లి, భగత్ నగర్, మంకమ్మతోట, వావిలాలపల్లి ప్రాంతాల్లో గల అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ కు ఘన నివాళులు అర్పించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాల, భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాల, మంకమ్మతోట లోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ మరియు అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు సి.వి. రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు.సి.వి. రామన్ భారతదేశ వైజ్ఞానిక రంగానికి చేసిన సేవలు అమోఘమని, ఆయన చేసిన పరిశోధనలకు గుర్తింపుగా నోబెల్ బహుమతి అందుకున్నారని, భారతరత్న పురస్కారం పొందిన గొప్ప శాస్త్రవేత్త అని డాక్టర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఆయన కనుగొన్న



"రామన్ ఎఫెక్ట్" నేటికీ శాస్త్ర ప్రపంచంలో ప్రాముఖ్యతను సంతరించుకుందని గుర్తు చేశారు. యువత విద్యార్థులు రామన్ గారిని స్ఫూర్తిగా తీసుకుని నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని సూచించారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు సౌరశక్తి, ఆహార గొలుసు, కృత్రిమ మేధస్సు, రోబో టెక్నాలజీ, సేంద్రియ ఎరువులతో కూరగాయల సాగు, పరిశుభ్రత ప్రాముఖ్యత, గణిత విన్యాసాలు వంటి పలు అంశాలపై శాస్త్రీయ నమూనాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. సి.వి. రామన్ గారి విశిష్టతను తెలియజేసే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి.విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2047' లక్ష్యంతో యువత ముందుకు రావాలి

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ కార్పొరేషన్, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )





భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని, దేశ ప్రగతి యువత భాగస్వామ్యంతోనే సాధ్యమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ 2047" కార్యక్రమం నేపథ్యంలో శనివారం కరీంనగర్‌లోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా రాష్ట్ర, జాతీయ స్థాయి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు.
కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని "వికసిత్ భారత్" అంశంపై దేశ ఆర్థిక, ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాల్లో సామాజిక, సాంకేతిక అభివృద్ధి తదితర అంశాలపై తమ అభిప్రాయాలు వ్యక్తపరిచారు. 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సందర్భంగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని మేయర్ తెలిపారు. యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం ద్వారా రైతుల ఆదాయం పెంపు, పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ నెట్‌వర్క్ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, అవినీతి రహిత పారదర్శక పాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు."వికసిత్ భారత్ 2047" కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని మేయర్ పిలుపునిచ్చారు. దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించి, ప్రధాని సంకల్పాన్ని నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ప్రసంగించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపక బృందం మేయర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జమ్మికుంట, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి ):

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండలం లోని కోరపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్



మేళాను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భారత ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. విజ్ఞాన శాస్త్రం దేశ అభివృద్ధికి పునాది అని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమానికి కోరపల్లి ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం ముఖ్య అతిథిగా, న్యాయ నిర్ణేతగా హాజరై విద్యార్థులు రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్లను పరిశీలించారు. వాటిలో నుంచి నాలుగు ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి ప్రశంసించారు. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం అభినందనీయం అని తెలిపారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ పెండెం శ్రీనివాస్, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ రవికాంత్ రాజు గైడ్ టీచర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దర్మం పేరు చెప్పుకొని గెలిచిన బండి చెప్పేవన్నీ అబద్ధాలే

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ):

కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు చేశారు. ధర్మం పేరుతో రెండు సార్లు ఎంపీగా గెలిచి కేంద్రమంత్రి అయిన బండి సంజయ్ అబద్ధాలు చెబుతూ ధర్మం తప్పుతున్నారని బి ఆర్ ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఎద్దేవా చేశారు.శనివారం నగరంలోని బి ఆర్ ఎస్ నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడారు. రెబల్‌గా పోటీ చేస్తే 15 ఏళ్లు సస్పెండ్ చేస్తామని చెప్పిన సంజయ్, అదే రెబల్స్‌ను బీజేపీలో చేర్చుకోవడం ఏ



ధర్మమో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళల ఓట్లతో బీజేపీ 30 సీట్లు గెలిచినప్పటికీ డిప్యూటీ మేయర్ పదవిని మహిళలకు ఇవ్వకపోవడం సరైందా అని ప్రశ్నించారు. బీజేపీ నుంచి గెలిచిన 19 మంది మహిళ కార్పొరేటర్లలో ఎవ్వరూ ఆ పదవికి అర్హులు కాదా అని నిలదీశారు. గతంలో అవినీతి ఆరోపణలు చేసిన వ్యక్తినే డిప్యూటీ మేయర్‌గా నియమించడం ధ ర ్మవిరుద్ధ మ ని విమర్శించారు.మున్సిపల్ పనులను తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటని, కేంద్రం నుంచి నిధులు తెచ్చే శక్తి ఉంటే తమ ఇంటి పరిసరాల్లో రోడ్లు మున్సిపల్ జనరల్ ఫండ్‌తో ఎందుకు వేయించుకున్నారని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి బీజేపీ 30 సీట్లు గెలిచిందని ఆరోపించారు. కేంద్ర మంత్రిగా చిత్తశుద్ధి ఉంటే పార్టీలకతీతంగా 66 మంది కార్పొరేటర్లను సీఎం వద్దకు తీసుకెళ్లి కరీంనగర్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నమ్మకద్రోహానికి డిప్యూటీ మేయర్ సునీల్ రావు కేరాఫ్ అడ్రస్ అంటూ హెచ్చరించారు. ఈ ప్రెస్‌మీట్‌లో మాజీ కార్పొరేటర్ అనూప్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆరే రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, బండ శ్రీకాంత్, తొంటి రాజేందర్, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, హనుమల్ల ఉమాశంకర్, యూత్ నాయకుడు సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రాణాలు కాపాడడానికే... తీసేందుకు కాదు

## నల్ల రిబ్బన్లతో ఐఎంఏ,తానా వైద్యుల నిరసన.. పోలీస్ కమిషనర్ కు వినతి

కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి ):

వైద్య వృత్తిపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ కరీంనగర్‌లోని ఐఎంఏ హాల్‌లో శనివారం వైద్యులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీనియర్ పీడియాట్రీషియన్‌పై దాడి జరిగిన ఘటనను హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడేందుకు వెళ్లిన వైద్యుడిపై దాడి చేయడంతో పాటు దుర్భాషలాడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా వైద్య వర్గాల్లో ఆగ్రహాన్ని రేపింది. బండ్లగూడ సన్ సిటీలోని క్రియాన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆరు నెలల శిశువు మృతి చెందిన నేపథ్యంలో ఆ ఆసుపత్రి వైద్యుడిపై వందలాది మంది దాడికి దిగడం తీవ్ర ఆందోళన కలిగించిందని వైద్యులు పేర్కొన్నారు. తానా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కటారి మాట్లాడుతూ చిన్న హాస్పిటల్లపై దాడులు జరగడం ప్రజలకు మేలు చేయదన్నారు. "రోగుల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేసే వైద్యులపై దాడులు చేయడం సమాజానికి ప్రమాదకరం. ఇలాంటి సంఘటనలు కొనసాగితే చిన్న ఆసుపత్రులు మూతపడే ప్రమాదం ఉంది. చివరికి




నష్టపోయేది సాధారణ ప్రజలే" అని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి వర్గాలకు చిన్న హాస్పిటళ్లు ఆధారమని ఆయన గుర్తుచేశారు. లీగల్ సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలి గాని దాడులకు దిగడం సమంజసం కాదన్నారు. అవసరమైతే అధికారులకు ఫిర్యాదు చేసి చట్టబద్ధంగా న్యాయం కోరాలని సూచించారు. వైద్యులపై దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలంటూ త్వరలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ ఆరు నెలల శిశువు మృతి చెందిందనే కారణంతో ఒక వైద్యుడిపై వందలాది మంది దాడి చేయడం పూర్తిగా ఖండించదగిన చర్య అన్నారు. "వైద్యులు రోగుల ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా పనిచేస్తారు. ప్రాణాలు తీయాలనే ఉద్దేశం ఎప్పటికీ ఉండదు. అత్యవసర పరిస్థితుల్లో అనుకోని సంఘటనలు చోటుచేసుకుంటే ప్రతి సారి వైద్యులను బాధ్యులుగా చూడటం సరైంది కాదు" అని పేర్కొన్నారు. కరోనా సమయంలో వైద్యులను దేవుళ్లుగా భావించిన ప్రజలు నేడు వారిపై తిరగబడటం బాధాకరమన్నారు. అన్యాయం జరిగిందని భావిస్తే చట్టపరమైన మార్గాల్లో పోరాడాలని, హింసకు పాల్పడటం సమాజానికి మేలు చేయదని సూచించారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎనమల నరేష్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి అమానుష సంఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. ప్రతి వైద్యుడు తన రోగిని కాపాడాలనే ధ్యేయంతోనే పనిచేస్తాడని, అదే తనకు గౌరవం, పేరు తీసుకువస్తుందని తెలిపారు. చిన్న ఆసుపత్రుల్లో తక్కువ ఖర్చుతో చికిత్స అందుతుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వ్యయం ఎక్కువగా ఉంటుందని ప్రజలు గుర్తించాలన్నారు. ఇలాంటి దాడులు కొనసాగితే చిన్న హాస్పిటళ్ల మనుగడకే ప్రశ్నార్థకం తలెత్తుతుందని హెచ్చరించారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు, కోశాధికారి డా. నీలిమ కాసం ,డా.విజయేంద్ర రెడ్డి, డా.బి.ఎన్.రావు డాక్టర్. సురేష్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజకుమార్, ఎఫ్ఒజీఎస్ఐ కార్యదర్శి డా. శ్రావంతి, కోశాధికారి డా. స్వప్న కె ,ఐఏపి జిల్లా అధ్యక్షుడిగా డా. రామ్ మోహన్, కార్యదర్శిగా డా. రఘునాథ్, డాక్టర్ పి ఆర్ రాజేందర్,డా. శ్రీలత రెడ్డి, డా. మోహన్ రెడ్డి, డా. ఝాన్సీ, డా. హిమబిందు, డా. విజయ్ కుమార్, డా. కృష్ణమూర్తి, డా. వేణుగోపాల్, డా. శివకుమార్, డా. రవికాంత్, డా.జే.సురేష్ కుమార్, డా. జ్యోతి ఎన్, డా. తత్విక, డా. శ్రీలక్ష్మి, డా. శ్రవణ్, డా. జాదవ్ ,డా.సుధీర్,డా.సునీల్ రెడ్డి,డా.నరేందర్,డా.ఐ.రవీందర్, డా.విజయలక్ష్మి,డా.విద్య,డా.నవీన్ పలువురు సీనియర్ వైద్యులు, యువ డాక్టర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సైన్స్ ప్రపంచాన్ని శాసిస్తూ నడిపిస్తుంది

– విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిసారించాలి

– మైథిలి ప్రిన్సిపల్ జవహర్ విద్యాలయం – ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం







**అశ్వారావుపేట, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి :** నేడు సైన్స్ ప్రపంచాన్ని శాసిస్తూ.. నడిపిస్తుందని ప్రతి విద్యార్థి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారిస్తూ ముందుకు సాగాలని జవహర్ విద్యాలయం ప్రిన్సిపల్ మైథిలి అన్నారు. శనివారం జవహర్ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన పలు రకాలైన ప్రాజెక్టులు,వాటి రూపకల్పనలో ఉపయోగించిన పరికరాలను విద్యార్థులు వివరించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మైథిలి మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో ముందుకు వెళుతుందని సమాజంలో వస్తున్న ఆధునిక సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. 1988లో భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు భారతీదేవి, కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దర్జీలు దర్జాగా జీవించాలి

– ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలను అందిస్తాం: ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి :** దర్జీలు దర్జాగా జీవించేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సంక్షేమ పథకాలను అందిస్తామని స్థానిక సంస్థల సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హౌనే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమ సొంత ఖర్చులతో నల్లబోతుల వరలక్ష్మి, వూడ రమాదేవి ఇరువురికి రెండు కుట్టుమిషన్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్త్రాన్ని కత్తిరించి, కలిపి కుట్టి ఓ రూపు తెచ్చేది దర్జీలు అని ఆ దుస్తులు మనిషికి దర్జాను తీసుకువస్తాయన్నారు.ఇలా ఓ మనిషికి డ్రెస్సులతో హుందాతనాన్ని తీసుకువస్తున్న దర్జీల బతుకుల్లో మాత్రం దర్జా మాయమవుతోంది. రెడీమేడ్ దుస్తుల రాకతో ఉపాధి కరువైందని, వారిని అవకాశం ఉన్నంతలో ప్రభుత్వపరంగా ఆదుకుంటూ అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, పలువురు వార్డు కౌన్సిలర్లు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈదర సర్వేశారరావు, ఉపాధ్యక్షులు కొనాకళ్ల శ్రీనివాస్, సెక్రటరీ పాత్రుని అప్పారావు , జాయింట్ సెక్రెటరీ నోముల సత్యప్రసాద్ , కోశాధికారి అధికార్ల నాగరాజు , ప్రచారా కార్యదర్శి నోముల రామకృష్ణ సహాయ కార్యదర్శి దార రవి, మహిళా కార్యవర్గ సభ్యులు, మైబూబీ, గుర్రాల, స్వప్న, వలిమ,శ్రీ లత, కమిటీ నెంబర్స్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో విజ్ఞానోత్సవం

– చిన్నారుల సృజనాత్మకతకు వేదిక

– సౌర కుటుంబం నుంచి నీటి శుద్ధి నమూనాల వరకూ వినూత్న ప్రదర్శనలు

– విద్యార్థుల ప్రతిభను అభినందించిన పాఠశాల యాజమాన్యం





**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి న్యూ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.విద్యార్థులు వివిధ అంశాలపై వినూత్న నమూనాలు రూపొందించి ఆకట్టుకున్నారు. జంతుప్రదర్శన శాల నమూనా, సౌర కుటుంబ నిర్మాణం, నీటి శుద్ధి పరికరాలు తదితర విజ్ఞాన నమూనాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. ఆకులు, పునర్వినియోగ వస్తువులు మరియు ఇతర సాధనాలతో రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి తరగతి విద్యార్థులు తమకు తోచిన ఆలోచనలను ఆవిష్కరించి విజ్ఞాన ప్రదర్శనలో భాగస్వాములయ్యారు. చిన్నారుల ఊహాశక్తి, పరిశోధనా తపన, వివరణ నైపుణ్యం ఉపాధ్యాయులను మెప్పించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. విజయ భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో విజ్ఞానాసక్తి పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్వహణ ప్రతినిధి కళావతి విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వారి ప్రతిభను వెలికితీయడంలో కీలకమని పేర్కొన్నారు. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి విభాగంలో పాల్గొనేలా మార్గనిర్దేశం చేశారు. విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– 7వ, 11వ వార్డుల్లో రోడ్లు – డ్రైనేజీ పనులకు శ్రీకారం – భద్రాచలం యమ్ యల్ ఏ తెల్లం







**భద్రాచలం, ఫిబ్రవరి 28,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని 7వ మరియు 11వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు. 7వ వార్డు సభ్యుడు కావురి గోపి, 11వ వార్డు సభ్యురాలు భూక్య సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవితతో పాటు వార్డు సభ్యులు చెంచు సుబ్బారావు (1వ వార్డు), బొంత రమణ (3వ వార్డు), బండారు శరత్ (4వ వార్డు), అబ్బినేని వినీల రాణి (6వ వార్డు), కారం సుజాత (9వ వార్డు), నిట్ట రాజు (10వ వార్డు), కారం దుర్గారావు (12వ వార్డు), ఇలముల అశోక్ (14వ వార్డు), సున్నం ఈశ్వరరావు (15వ వార్డు), సున్నం భూలక్ష్మి (17వ వార్డు), జగ్గా కుమారి (18వ వార్డు), ఇర్ప అనసూయ (20వ వార్డు) పాల్గొన్నారు.అనంతరం 7వ, 11వ వార్డు సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవితలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, మహ్మద్ జిందా, ఎండి నవాబ్, సరేళ్ళ నరేష్, దొడ్డిపట్ల కోటేష్, దుద్దుకూరు సాయిబాబా, చింతాడి రామకృష్ణ, మామిడి పుల్లారావు, కొప్పుల శ్రీను, సరేళ్ళ వెంకటేష్, ఎండి బషీర్, యువ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ

– పీఎఫ్ సౌకర్యాలు తక్షణం అమలు చేయాలి – సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్



**భద్రాచలం , ఫిబ్రవరి 28,ప్రజాజ్యోతి :** అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు.సీఐటీయూ భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నకిరేకంటి నాగరాజు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ, ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, పోరాటాల ద్వారా సాధించుకున్న పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారని తెలిపారు. ఈ నిరసన కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ అమలులో నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల పేరుతో కాంట్రాక్టర్లు డబ్బులు మింగేస్తున్నారని, ఈ విషయాన్ని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు.గ్రామపంచాయతీలు, ఆసుపత్రులు, పర్యాటక శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, కార్పొరేషన్లు, వివిధ ప్రభుత్వ పథకాల కింద పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. కనీసం మూడు నుంచి నాలుగు నెలల వరకు జీతాలు చెల్లించకపోవడం తీవ్రమైన అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా పోరాటాలకు దిగక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు వైవీ రామారావు, ఎంబీ నర్సారెడ్డి, కొలగాని రమేష్, పట్టణ నాయకులు పి. సంతోష్ కుమార్, అజయ్ కుమార్, చంద్రలీల, వెంకటలక్ష్మి, బి. రమ, అప్పారి రాము, కాపుల రవి, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు

– జెండా ఆవిష్కరించిన మహిళా టైలర్లు





**పినపాక,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 28 ప్రపంచ టైలర్స్ డే వేడుకలు పినపాక మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో సీనియర్ టైలర్ మేడగం సామ్రాజ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో టైలర్లు జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో మహిళా టైలర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, స్వయం ఉపాధి ద్వారా అనేక కుటుంబాలు స్థిరపడుతున్నాయని తెలిపారు. చిన్న స్థాయి వ్యాపారంగా ప్రారంభమైన టైలరింగ్ వృత్తి, నేటి రోజుల్లో ఫ్యాషన్ రంగంలోనూ ప్రాధాన్యం సంతరించుకుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ వృత్తి ప్రధాన ఆధారంగా నిలుస్తోందని వివరించారు. మహిళా టైలర్లు కేవలం దుస్తులు కుట్టడమే కాకుండా, నైపుణ్యంతో కొత్త డిజైన్లు రూపొందిస్తూ స్థానిక మార్కెట్‌లో గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. పండుగలు, వివాహాలు, పాఠశాల యూనిఫాంల తయారీలో వారి సేవలు అత్యంత ముఖ్యమని అన్నారు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించగలిగే ఈ వృత్తి మహిళలకు ఆర్థిక స్వావలంబనను అందిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అర్హులైన టైలర్ లకు అందిస్తున్న రుణాలు మరియు శిక్షణా కార్యక్రమాలను మరింత విస్తరించాలని కోరారు. యువతులు టైలరింగ్‌ను ఉపాధి మార్గంగా ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడగం సామ్రాజ్యం, అక్కిర వేణుగోపాలాచారి, గంగిరెడ్డి సౌజన్య, గుండు అనిత, దల్లి శైలజ, గీద అమూల్య, వసంత, మండలంలోని అన్ని గ్రామాల టైలర్స్ పాల్గొన్నారు.

# ఎర్రగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞానోత్సవ సందడి

– నోబెల్ విజేత సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని చలపతి రాజు సూచన – విద్యార్థుల ప్రతిభకు మెచ్చుకున్న అతిథులు




**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** అనబర్ రెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిల్లా విజ్ఞాన అధికారి చలపతి రాజు మాట్లాడుతూ, నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్ ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కృషి, పట్టుదల, విజ్ఞానాసక్తి ఉంటే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని అన్నారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ మరియు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సునంద రెడ్డి మాట్లాడుతూ, విజ్ఞానం సమాజాభివృద్ధికి మూలాధారం అని, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.వసంత, ప్రసాద్‌ల పర్యవేక్షణలో, సమన్వయకర్త ఎం. పద్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం మరియు ప్రశ్నోత్తర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన విజ్ఞాన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్న చిన్న ప్రయోగాల ద్వారా శాస్త్ర సూత్రాలను సులభంగా వివరించడం విశేషంగా నిలిచింది. విజ్ఞాన క్విజ్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో విజ్ఞాన నినాదాలు ప్రతిధ్వనించాయి. విద్యార్థుల్లో పరిశోధనా స్ఫూర్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు మార్గదర్శనం అందించారు. సైన్స్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, బాబురావు, బాలు, సుశీల, మోతీలాల్, మీరా సాహెబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

– కేవలం రూ..151 రూపాయలతో భక్తుల చెంతకు తలంబ్రాలు



**సత్తుపల్లి ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణోత్సవ ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు కేవలం రూ.. 151 రూపాయలతో అందజేయనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ తెలిపారు. శనివారం వారి కార్యాలయం నందు తలంబ్రాల పోస్టర్ను ఆవిష్కరించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం వెళ్ళలేని భక్తుల సౌకర్యార్థం,టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేరవేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో ముత్యాల తలంబ్రాలు కావలసినవారు ఆన్లైన్ ద్వారా డబ్ల్యూ.డబ్ల్యూ. డబ్ల్యు. టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్.జిఓవి.ఇన్ బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ లలో కూడా సంప్రదించవచ్చునని అన్నారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి 9154298585 ఉ 7981790551, అశ్వరావుపేట 7337072844, విఎం బంజర 8185851075, కల్లూరు 8688972823, అన్నపురెడ్డిపల్లి 9701573644 నంబర్లకు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఏడీసీలు ఇబ్రాయిల్, అప్పారావు, ఆఫీస్ సిబ్బంది బాబురావు, కోటేశ్వరరావు, వి బి ఓ ఆనందరావు, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ–జర్నలిస్టుల అనుబంధం పరస్పర విశ్వాసానికి నిదర్శనం

– ఆర్టీసీ డిపోలో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

– రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): ఆర్టీసీ కార్యకలాపాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేందుకు జర్నలిస్టులు అందిస్తున్న సహకారం అభినందనీయమని టియుడబ్ల్యూజె (ఐ జె యు) జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) వనపర్తి డిపోలో శనివారం నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. దీర్ఘకాలం



పాటు సంస్థకు సేవలందించిన ఉద్యోగులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ఆర్టీసీ–జర్నలిస్టుల మధ్య ఉన్న అనుబంధంపై విస్తృతంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ కార్యకలాపాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేందుకు జర్నలిస్టులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలు, ప్రయాణికులకు అందిస్తున్న సేవలు, కొత్త పథకాలు, ప్రత్యేక బస్సు సౌకర్యాలు వంటి అంశాలను ప్రజలకు సమగ్రంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఆర్టీసీ అందిస్తున్న బస్ పాస్ సౌకర్యం గురించి కూడా ఆయన వివరించారు. సమాచార సేకరణ కోసం తరచూ ప్రయాణాలు చేసే జర్నలిస్టులకు బస్ పాస్ ఎంతో ఉపయోగకరమని, ఇది వారికి సమయాన్ని, ఖర్చును ఆదా చేస్తుందని చెప్పారు. ఈ సౌకర్యం జర్నలిస్టుల వృత్తి బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఆర్టీసీ, మీడియా మధ్య ఉన్న ఈ పరస్పర సహకారం ప్రజాసేవకు బలమైన పునాది అని గుండ్రాతి మధు గౌడ్ పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యం కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, సిబ్బంది, జర్నలిస్టులు మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై యుద్ధంతో క్రూడ్ ఆయిల్‌కు కొరత

మొదటిపేజీ తరువాయి..

కొనసాగితే.. ఈ ధర బ్యారెల్‌కు 80 డాలర్ల మార్కును దాటుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దిగుమతులపై ఆధారపడిన భారతదేశంలోని సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణం కానుంది. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఇరాన్ ఉత్తరాన.. ఒమన్, యూఏఈ, దక్షిణాన ఉన్న ఈ సన్నని సముద్ర మార్గం ప్రపంచ చమురు సరఫరాకు గుండెకాయ లాంటిది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే క్రూడ్, ఒఔఉలో దాదాపు 20 నుంచి 30 శాతం ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఒకవేళ ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధిస్తే.. ప్రపంచ ఇంధన మార్కెట్ కుప్పకూలే ప్రమాదం ఉంది. రోజుకు దాదాపు 2 కోట్ల బ్యారెళ్ల చమురు ఈ మార్గం ద్వారానే సరఫరా అవుతుండటంతో.. సప్లై చైన్ తెగిపోయి పెట్రో ధరలు ఆకాశాన్ని తాకడం ఖాయం. భారత్ విషయానికి వస్తే.. మన దేశానికి అవసరమైన క్రూడ్ లో దాదాపు 60–70 శాతం పశ్చిమ ఆసియా దేశాల నుండే వస్తోంది. ప్రస్తుతం భారత్ ఇరాన్ నుంచి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినప్పటికీ.. సౌదీ అరేబియా నుంచి 13–17?, ఇరాక్ నుంచి 24?, యూఏఈ వంటి దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ దేశాలన్నీ చమురు రవాణాకు హోర్ముజ్ జలసంధినే వాడుతుంటాయి. ఈ నేపథ్యంలో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంటే.. రవాణా ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరిగి దేశీయంగా పెట్రోల్, డీజిల్ లీటరు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు, ఇంధన ధరల పెంపు నిత్యావసర వస్తువుల రేట్లను భారీగా పెంచేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమెరికా తన క్షిపణి దాడులను ఇరాన్ సైనిక స్థావరాలకే పరిమితం చేసినప్పటికీ.. ఇరాన్ గనుక ఆర్థికపరమైన ఒత్తిడి తెచ్చేందుకు చమురు సరఫరాను అడ్డుకుంటే పరిస్థితి చేయిదాటిపోతుంది. దాదాపు 500 బిలియన్ డాలర్ల విలువైన క్రూడ్ ట్రేడ్ ఈ చిన్న సముద్ర మార్గంపైనే ఆధారపడి ఉంది. ఇరాన్ తన సైనిక బలగాలను హోర్ముజ్ ప్రాంతంలో మోహరించడం అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. చమురు ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాన్ని తగ్గించేందుకు భారత్ వంటి దేశాలు వ్యూహాత్మక చమురు నిల్వలను సిద్ధం చేసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. ఈ ఉద్రిక్తతలు ఎన్ని రోజుల్లో తగ్గుతాయనే అంశంపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ వాహనదారులు కూడా రేట్లు పెరగటానికి ముందే ఫుల్ ట్యాంక్ చేయించుకుంటే మంచిదని భావిస్తున్నారు. ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దయ్యాయి. ఇప్పటికే 10 విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు నిరాశగా వెనుదిరిగారు. దేశంలో ఉన్న పలు ఎయిర్ పోర్ట్‌ల నుంచి ఇరాన్ ఇజ్రాయిల్ వెళ్ళే విమానాలు రద్దు కావడం గమనార్హం. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయిల్‌లో అన్ని ఎయిర్ పోర్ట్‌లు మూసివేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు చేస్తుండగా.. ఖతార్, బెహ్రాయిన్, కువైట్, యూఏఈలో ఉన్న అమెరికా ఫోర్సెస్‌పై ఇరాన్ మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఖతార్, కువైట్, యూఏఈ దేశాలు ఎయిర్ స్పేస్ ను క్లోజ్ చేశాయి. ఖతార్ రాజధాని నగరం దోహాలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఖతార్ డిఫెన్స్ మినిస్టీ ఈ మిస్సైల్ అటాక్?ను ధృవీకరించింది.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

మొదటిపేజీ తరువాయి..

వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల




జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం. వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోట్గి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి.మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కార్యక్రమంలోహెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు

### విశాఖ శారదాపీఠం ఆలయం

## కూల్చివేస్తే అడ్డుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్‌ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. హెచ్‌ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు.



పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని, లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామిజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. నీకేదో పోయేగాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.

### శారద పీఠం భూములు

## కొనసాగింపు

మొదటిపేజీ తరువాయి..

ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట



భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జలమండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

### కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

#### హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం – గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్– ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు..

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరపున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన పక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

మొదటిపేజీ తరువాయి..

బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విమక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు.

గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది.

ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967